# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 179 పేజిలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం -07- జూలై - 2025


**డిప్లొమాను ఇంటర్‌తో సమానంగా పరిగణించాలి:**



# ఇన్ని ఇళ్లు ఇచ్చిన చరిత్ర ఎక్కడా లేదు

- ఖమ్మం జిల్లా మధిరలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ
- ఈ ఏడాది రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని వెల్లడి
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఎలాంటి మేలు జరగలేదని విమర్శ
- మధిరలో రూ.6.45 కోట్లతో ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పేద ప్రజల సొంతింటి కలను తమ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం తన సొంత నియోజకవర్గమైన ఖమ్మం జిల్లా మధిరలో పర్యటించిన ఆయన, అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. - మిగతా 2 లో

## తెలంగాణలో యూరియా కొరతపై విచారణ జరపాలి



కేటీఆర్ డిమాండ్

- తెలంగాణలో తీవ్రమైన యూరియా కొరత
- కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్
- బ్లాక్ మార్కెట్‌పై తక్షణమే విచారణ జరపాలని డిమాండ్
- యూరియా బస్తా ధర రూ.325కు పెరిగిందని ఆరోపణ
- కేంద్రం నుంచే సరఫరాలో లోటు జరిగిందంటున్న రాష్ట్ర ప్రభుత్వం

## ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ఉచితంగా 20 వేల సైకిళ్ల పంపిణీ



- తెలంగాణలోని విద్యార్థులకు భారీ శుభవార్త
- రూ. 4 వేల విలువైన సైకిల్ విద్యార్థులకు ఉచితంగా పంపిణీ
- 1న బండి సంజయ్ పుట్టిన రోజును పురస్కరించుకుని
- ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివే పదో తరగతి విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ

పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేయనున్నారు. రూ. 4 వేల విలువైన సైకిల్ విద్యార్థులకు ఉచితంగా అందనుంది. మరి ఏ జిల్లాల వారికి ఈ సైకిళ్లు అందుతాయి. ఎవరెవరికి ఈ సైకిళ్లు అందుతాయో ఇక్కడ తెలుసుకోండి.కేంద్ర హోంశాఖ- మిగతా 2 లో


# శ్యామా ప్రసాద్ ముఖర్జీ లేకుంటే కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగంగా ఉండేది కాదు

- గుజరాత్‌లో శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు
- జమ్ముకశ్మీర్ కోసం ఆయన చేసిన త్యాగాలు, సేవలను స్మరించుకున్న అమిత్ షా
- జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే భారత రాజ్యాంగంలోని 370 ఆర్టికల్‌ను శ్యామా ప్రసాద్ ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకించారు



భారతీయ జన్‌సంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ లేకపోతే కశ్మీర్ భారత్‌లో కలిసేది కాదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఆదివారం ఆయన జయంతి సందర్భంగా గుజరాత్‌లోని ఆనంద్‌లో శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ దేశానికి ముఖ్యంగా జమ్ముకశ్మీర్ కోసం ఆయన చేసిన త్యాగాలు, సేవలను స్మరించుకున్నారు.జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే భారత రాజ్యాంగంలోని 370 ఆర్టికల్‌ను శ్యామా ప్రసాద్ ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకించారు. కశ్మీర్‌కు స్వయంతప్రతిపత్తి కల్పించకుండా భారత్‌లోనే పూర్తిగా విలీనం చేయాలని వాదించారు. 901లో బంగాల్‌లో పుట్టిన శ్యామా ప్రసాద్ ముఖర్జీ గొప్ప జాతీయవాద నాయకుడు. దేశ ప్రజలు ఆయనను జమ్ముకశ్మీర్?తో అనుసంధానిస్తున్నారు. అది నిజమే ఎందుకంటే - మిగతా 2 లో

# టెక్నాలజీతో కొత్త ముప్పు మీ మెదడును హ్యాక్ చేయొచ్చు!



- మెదడును హ్యాక్ చేయడం సైన్స్ ఫిక్షన్ కాదని హెచ్చరిస్తున్న నిపుణులు
- బ్రెయిన్-కంప్యూటర్ ఇంటర్‌ఫేస్ (బీసీఐ) టెక్నాలజీతో కొత్త ముప్పులు
- మెదడు నుంచి వచ్చే సిగ్నల్స్ దొంగిలించి ఆలోచనలు తెలుసుకునే ప్రమాదం
- మానసిక స్వేచ్ఛను కాపాడేందుకు 'కాగ్నిటివ్ లిబర్టీ' హక్కు అవసరమన్న వాదన
- మెదడుకు సైబర్ భద్రత కల్పించేందుకు వస్తున్న 'న్యూరోసెక్యూరిటీ' రంగం

# ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు చంద్రబాబు సర్కార్ శుభవార్త!

- ఏపీలో మహిళా ఉద్యోగుల పిల్లల కోసం
- చంద్రబాబు అదిరిపోయే శుభవార్త!
- 216 ప్రాంతాలలో క్రెష్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు
- ప్రభుత్వ భవనాలలోనే నిర్వహణకు ఏర్పాట్లు
- మహిళా ఉద్యోగుల కోసం పని ప్రదేశాలలో క్రెష్‌లు ఏర్పాటు
- మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ నిర్ణయంతో సంతోషం
- ఏపీ ప్రభుత్వం క్రెష్ ల ఏర్పాటుకు కేంద్ర సహాయాన్ని



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అదిరిపోయే శుభవార్త చెప్పింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీలో పని చేసే ప్రభుత్వ మహిళా ఉద్యోగుల కోసం శుభవార్త చెప్పబోతోంది. ఉద్యోగం చేసే మహిళలు పిల్లల అలనా పాలనా చూసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారని భావించిన చంద్రబాబు సర్కార్ మహిళలకు ఇకపై ఆ ఇబ్బంది లేకుండా ఉండేలా ఏర్పాట్లు చేయబోతోంది. మహిళలకు శుభవార్త చెప్పనున్న చంద్రబాబు సర్కార్ మహిళలు ఇటు జాబ్ ను అటు పిల్లల అలనా పాలనను చూసుకోవడానికి ఇబ్బంది పడుతున్న క్రమంలో, ఈ మెంటల్ స్ట్రెస్ నుండి మహిళలకు విముక్తి కల్పించాలని నిర్ణయించిన ఏపీ సర్కార్ పని ప్రదేశాలలో క్రెష్ లను, చిన్నారుల సంరక్షణ కేంద్రాలను ఏర్పాటుచేసి వారికి ఆ ఇబ్బంది నుండి విముక్తి కల్పించాలని నిర్ణయించింది. ఇక ఈ మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ దీనికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసింది. 216 ప్రాంతాలలో క్రెష్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు రాష్ట్రవ్యాప్తంగా 216 ప్రాంతాలను గుర్తించి అక్కడ క్రెష్ లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్ర సహకారం కోసం ప్రతిపాదనలను పంపించింది. మహిళా ఉద్యోగులు ఎక్కువగా పనిచేసే ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలలో క్రెష్ లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు తెలుస్తుంది. ప్రభుత్వ భవనాలలోనే నిర్వహణకు ఏర్పాట్లు వంద మంది కంటే ఎక్కువ ఆడవారు పని చేసే చోట క్రెష్ లు ఏర్పాటు చేయాలని భావిస్తున్న ప్రభుత్వం - మిగతా 2 లో

## బ్రిక్స్ సదస్సు కోసం బ్రెజిల్ చేరుకున్న ప్రధాని మోదీ



బ్రిక్స్ దేశాల 17వ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు బ్రెజిల్ వెళ్లిన భారత ప్రధాని నరేంద్ర మోదీకి అక్కడ ఒక అపూర్వ, ఆధ్యాత్మిక స్వాగతం లభించింది. రియో డి జనీరో నగరంలో విమానం దిగిన ప్రధానికి, స్థానిక సంగీత కళాకారులు 'ఓం గం గణపతయే నమః' అనే సంస్కృత గణేశ మంత్రాన్ని ఆలపించి ఘనంగా స్వాగతం పలికారు.భారతీయ సంప్రదాయ సంగీతానికి బ్రెజిల్ సంగీత శైలిని జోడించి, అక్కడి గాయనీగాయకులు ఈ మంత్రాన్ని అద్భుతంగా ఆలపించారు. ఈ ప్రదర్శనను చూసి ప్రధాని మోదీ ఎంతో ముగ్ధులయ్యారు. ఆయన చేతులు జోడించి, చిరునవ్వుతో నిలుచుండిపోయారు. ఈ ఆధ్యాత్మిక స్వాగతం భారత సాంస్కృతిక వారసత్వం ప్రపంచవ్యాప్తంగా ఎంతగా విస్తరిస్తోందో తెలియజేసింది.కార్యక్రమం ముగిశాక, ప్రధాని మోదీ స్వయంగా ఆ కళాకారులను కలిసి అభినందించారు. ప్రతి ఒక్కరితో - మిగతా 2 లో

- బ్రెజిల్‌లో మోదీకి ఆధ్యాత్మిక స్వాగతం
- గణేశ మంత్రంతో స్వాగతం పలికిన కళాకారులు
- రియోలో 'ఓం గం గణపతయే నమః' మంత్రంతో ఘన స్వాగతం
- స్థానిక కళాకారుల ప్రదర్శనకు ప్రధాని మోదీ ముగ్ధులు
- ప్రతి కళాకారుడినీ అభినందించిన ప్రధాని
- మోదీని కలవడం జీవితంలో మర్చిపోలేమన్న కళాకారులు
- నాలుగు రోజుల పాటు బ్రెజిల్‌లో కొనసాగనున్న ప్రధాని పర్యటన

## మొదటిపేజీ తరువాయి

# ఇన్ని ఇళ్లు ఇచ్చిన చరిత్ర ఎక్కడా లేదు



ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి సంవత్సరంలోనే రూ.22,500 కోట్ల భారీ బడ్జెట్‌తో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని భట్టి తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ ఒకేసారి ఇన్ని గృహాలు కేటాయించలేదని ఆయన పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదల కోసం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని ఆయన విమర్శించారు. తాము రైతు భరోసా కోసం రూ.17,500 కోట్లు చెల్లించామని గుర్తుచేశారు.ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూ, రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. నిరుద్యోగుల కోసం రూ.8 వేల కోట్లతో 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని, డ్వాక్రా మహిళలకు రూ.లక్ష కోట్లతో రుణ సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని భట్టి విక్రమార్క వెల్లడించారు.అనంతరం, మధిర పట్టణ అభివృద్ధిలో భాగంగా రూ.6.45 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అంబారుపేట పెద్ద చెరువు ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంతో పట్టణానికి కొత్త శోభ వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెలంగాణలో యూరియా కొరతపై విచారణ జరపాలి



తెలంగాణలో తీవ్రమైన ఎరువుల కొరత నెలకొందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో యూరియాను బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్నారని ఆరోపిస్తూ, ఈ వ్యవహారంపై తక్షణమే విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా కేటీఆర్ స్పందించారు. "సబ్సిడీపై రూ.266.50కి లభించాల్సిన యూరియా బస్తా ధర, ఇప్పుడు రూ.325కి ఎందుకు పెరిగింది? దీనికి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, ప్రజలకు సమాధానం చెప్పాలి" అని ప్రశ్నించారు. ఈ కృత్రిమ కొరతను ఎవరు సృష్టిస్తున్నారు? తెర వెనుక ఉండి ఈ బ్లాక్ మార్కెట్ దందాను నడిపిస్తున్నదెవరు? అని నిలదీశారు. ఆధార్ కార్డు తప్పనిసరి చేసినా రైతులకు కనీసం ఒక్క బస్తా యూరియా కూడా ఇవ్వలేని దుస్థితి ఎందుకొచ్చిందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం రైతు భరోసా, రుణమాఫీ వంటి హామీలను అమలు చేయడంలో విఫలమైందని కేటీఆర్ విమర్శించారు.మరోవైపు, ఖరీఫ్ సీజన్‌లో యూరియా కొరత రైతులను తీవ్రంగా వేధిస్తోంది. రాష్ట్రంలో 1.94 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఉన్నట్లు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. ఈ విషయంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గత వారమే కేంద్రానికి లేఖ రాశారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు గాను తెలంగాణకు 5 లక్షల టన్నుల యూరియాను కేటాయించిన కేంద్రం, కేవలం 3.06 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేసిందని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. తక్షణమే మిగిలిన కోటాను విడుదల చేయాలని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డాను కోరారు. అలాగే, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు కూడా లేఖలు రాసి, ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బ్రిక్స్ సదస్సు కోసం బ్రెజిల్ చేరుకున్న ప్రధాని మోదీ



కరచాలనం చేసి, వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. "ప్రధాని మా ప్రదర్శనను ఇంతగా ఆస్వాదించడం మాకు ఎంతో ఆనందాన్నిచ్చింది. ఆయన మమ్మల్ని వ్యక్తిగతంగా కలవడం ఎప్పటికీ మరిచిపోలేం" అని కళాకారులు తమ సంతోషాన్ని పంచుకున్నారు.ప్రధాని మోదీ బ్రెజిల్‌లో నాలుగు రోజుల పాటు పర్యటించనున్నారు. ఐదు దేశాల పర్యటనలో భాగంగా ఆయన అర్జెంటీనా నుంచి ఇక్కడికి చేరుకున్నారు. రియోలో జరిగే బ్రిక్స్ సదస్సు అనంతరం, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వా ఆహ్వానం మేరకు రాజధాని బ్రసీలియాలో పర్యటిస్తానని ప్రధాని మోదీ

# ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు చంద్రబాబు సర్కార్ శుభవార్త!

మొదటిపేజీ తరువాయి



అన్ని ప్రభుత్వ విభాగాల కార్యాలయాల వద్ద వీటిని ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపించింది. సాధ్యమైనంతవరకు ప్రభుత్వ భవనాలలోనే వీటిని నిర్వహించటానికి కూడా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలుస్తోంది. మహిళా ఉద్యోగులకు చంద్రబాబు హామీ ఏపీ సీఎం చంద్రబాబు కొంతకాలం క్రితం మహిళా ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యంగా మహిళా ఉద్యోగులు కుటుంబ జీవితాన్ని, ఇటు ఉద్యోగ జీవితాన్ని రెండింటిని బ్యాలెన్స్ చేయాల్సి ఉంటుందని, పిల్లల్ని పెంచే బాధ్యత మహిళల పైనే ఉంటుంది కాబట్టి, వారి విషయంలో మహిళలకు ఉన్న ఇబ్బందిని దృష్టిలో పెట్టుకుని వారి కష్టాలను తొలగించడం కోసం పని ప్రదేశాలలో క్రెష్ లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. అమరావతిలో నిర్వహిస్తున్న క్రెష్ ఇందులో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ వీటిని ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలను సిద్ధం చేసి వేగంగా అడుగులు ముందుకు వేస్తోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అమరావతి సచివాలయంలో ఒక క్రెష్ నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఆరు నెలలు పైబడిన పిల్లలను చూసుకుంటారు. పిల్లల సంరక్షణ కోసం ఒక కార్యకర్త, ఒక సహాయకురాలు ఉంటారు. అన్ని వసతులు అక్కడ ఉంటాయి. మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ నిర్ణయంతో సంతోషం ఇక తల్లిదండ్రులు తెచ్చి ఇచ్చిన ఆహారాన్ని అక్కడ పిల్లలకు తినిపిస్తారు. సాయంత్రం ఉద్యోగం అయిపోయిన తర్వాత తల్లులు తమ పిల్లల్ని తీసుకుని ఇళ్లకు వెళ్తారు. ఇదే విధానంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళా ఉద్యోగులు పనిచేసే ప్రతిచోట క్రెష్ లు ఏర్పాటు చెయ్యాలని ఏపీ ప్రభుత్వం భావిస్తుంది. అందుకు కేంద్ర

# శ్యామా ప్రసాద్ ముఖర్జీ లేకుంటే కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగంగా ఉండేది కాదు



మొదటిపేజీ తరువాయి

ఆయన లేకపోతే కశ్మీర్ భారత్‌లో అంతర్భాగంగా ఉండేది కాదు. ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషాన్ నహీ ఛాలెంగే అంటూ నినాదాలు చేస్తూ కశ్మీర్? కోసం తన ప్రాణాలను అర్పించారు. అలాగే బెంగాల్ ఈ రోజున భారత్?లో భాగంగా ఉండటానికీ కూడా శ్యామా ప్రసాద్ ముఖర్జీ, స్వామి ప్రణవానందకే పూర్తి క్రెడిట్ చెందుతుంది' అని అమిత్ షా అన్నారు.ఇక 10 మందితో ప్రారంభించిన భారతీయ జనసంఘ్ ఇప్పుడు ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని అమిత్? షా పేర్కొన్నారు. మాజీ ప్రధాని జవహర్?లాన్ నెహ్రూ మంత్రివర్గాన్ని బుజ్జగించే విధానానికి నిరసనగా ఆయన రాజీనామా చేశారు. ఆ తర్వాత భారతీయ జనసంఘ్?ను స్థాపించారు. ఇది భారతీయ సంస్కృతి, ప్రయోజనాలకు కోసం అంకితమైన పార్టీగా దీనిని తీసుకొచ్చారు. నాడు 10మందితో ప్రారంభమై, నేడు 12 కోట్ల మంది సభ్యులతో అతి పెద్ద రాజకీయ పార్టీగా అవతరించింది. ఈ సందర్భంగా ఆయనకు నేను శిరస్సు వంచి నమస్కరిస్తున్నా' అని అమిత్? షా చెప్పారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, జవహర్?లాన్? నెహ్రూ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వంలో పరిశ్రమల, సరఫరా శాఖ మంత్రిగా చేరారు. ఆ పదవిలో ఉండగా, చిత్తరంజన్ లోకోమోటివ్ ఫ్యాక్టరీ, సింద్రి ఫర్టిలైజర్ కార్పొరేషన్, హిందుస్థాన్ వంటి దిగ్గజ సంస్థలు ప్రారంభించి, భారత పారిశ్రామిక వృద్ధికి బలమైన పునాది వేసే సంస్థలను స్థాపించారు. ఆ తర్వాత వచ్చిన విభేదాల కారణంగా తన పదవికి రాజీనామా చేసి 1951లో భారతీయ జనసంఘ్?ను స్థాపించారు.యాకత్ అలీ ఖాన్‌తో జరిగిన ఢిల్లీ ఒప్పందంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ముఖర్జీ 1950,ఏప్రిల్ 6న కేంద్ర మంత్రివర్గానికి రాజీనామా చేశారు. అనంతరం 1951, అక్టోబర్ 21న, ఢిల్లీలో భారతీయ జనసంఘ్‌ను స్థాపించారు. 1953లో కశ్మీర్?లో సందర్శించేందుకు వెళ్లినప్పుడు అక్కడు అరెస్ట్ చేశారు. జైలులో ఉండగానే జూన్? 23న మరణించారు.


# టెక్నాలజీతో కొత్త ముప్పు.. మీ మెదడును హ్యాక్ చేయొచ్చు!

మొదటిపేజీ తరువాయి

మనిషి మెదడును హ్యాక్ చేయడం అనేది ఇప్పటివరకు సైన్స్ ఫిక్షన్ సినిమాల్లో చూశాం. కానీ, వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీతో ఇది భవిష్యత్తులో నిజమయ్యే ప్రమాదం ఉందని న్యూరోసైన్స్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా బ్రెయిన్-కంప్యూటర్ ఇంటర్‌ఫేస్ (బీసీఐ) టెక్నాలజీ ఈ సరికొత్త ముప్పునకు దారులు తెరుస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**టెక్నాలజీతో ముప్పు ఎలా?**

ఆలోచనల ద్వారా కంప్యూటర్లు, ఇతర పరికరాలను నియంత్రించేందుకు బీసీఐ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. శరీరంలో అమర్చే ఇంప్లాంట్లు లేదా తలపై ధరించే సెన్సార్ల ద్వారా ఇది పనిచేస్తుంది. అయితే, ఈ సాంకేతికతే హ్యాకర్లకు ఒక ఆయుధంగా మారవచ్చని కార్నెల్ యూనివర్సిటీ అధ్యయనం హెచ్చరించింది. హ్యాకర్లు మెదడు నుంచి కంప్యూటర్‌కు వెళ్లే డేటాను అడ్డగించి, మన ఆలోచనలను చదివే ప్రమాదం ఉందని పరిశోధకులు చెబుతున్నారు.అంతేకాదు, మెదడుకు పంపే సిగ్నల్స్‌ను తారుమారు చేసి మన భావోద్వేగాలు, నిర్ణయాలు, ప్రవర్తనను కూడా ప్రభావితం చేయవచ్చని నిపుణులు ఆందోళన చెందుతున్నారు. ఉదాహరణకు, పార్కిన్సన్ వ్యాధిగ్రస్తులకు వాడే డీప్-బ్రెయిన్ స్టిమ్యులేటర్లను హ్యాక్ చేసి, మెదడు పనితీరును మార్చేయగలరని యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ గ్లోబల్ క్యాంపస్ నివేదిక పేర్కొంది.



**మానసిక స్వేచ్ఛకు గ్యారెంటీ ఏది?**

ఈ టెక్నాలజీ వల్ల 'న్యూరోప్రైవసీ' అనే కొత్త సమస్య తెరపైకి వచ్చింది. మన మెదడులోని డేటా బయటకు తెలిస్తే, అనారోగ్య సమస్యలు లేదా వ్యక్తిగత ఆలోచనలు బహిర్గతమవుతాయి. దీన్ని నిపుణులు 'కాగ్నిటివ్ లిబర్టీ' (మానసిక స్వేచ్ఛ) ఉల్లంఘనగా అభివర్ణిస్తున్నారు. ప్రతి వ్యక్తికి తమ ఆలోచనలపై పూర్తి నియంత్రణ, గోప్యత ఉండే హక్కును కల్పించాల్సిన అవసరం ఉందని టైమ్ నివేదిక నొక్కి చెప్పింది.

**పరిష్కారంగా 'న్యూరోసెక్యూరిటీ'!**

అయితే, ప్రస్తుతం విస్తృత స్థాయిలో 'మైండ్ కంట్రోల్' చేసేంత శక్తివంతమైన టెక్నాలజీ అందుబాటులో లేదని యునెస్కో కొరియర్ స్పష్టం చేసింది. అయినప్పటికీ, భవిష్యత్ ముప్పును ఎదుర్కొనేందుకు నిపుణులు 'న్యూరోసెక్యూరిటీ' అనే కొత్త విభాగాన్ని అభివృద్ధి చేస్తున్నారు. కంప్యూటర్లను కాపాడే సైబర్ సెక్యూరిటీ తరహాలోనే, మెదడుకు అనుసంధానించిన పరికరాలను ఎన్‌క్రిప్షన్, సురక్షిత ప్రోటోకాల్స్ ద్వారా రక్షించడమే దీని లక్ష్యం. బీసీఐ టెక్నాలజీ వైద్య రంగం నుంచి వినియోగదారుల చేతికి వస్తున్న తరుణంలో, కఠినమైన భద్రతా నియమావళి, నైతిక మార్గదర్శకాలు తప్పనిసరి అని నిపుణులు సూచిస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు ఉచితంగా 20 వేల సైకిళ్ల పంపిణీ



మొదటిపేజీ తరువాయి

సహాయ మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా ఉచితంగా 20 వేల సైకిళ్లను పంపిణీ చేసేందుకు సిద్ధమయ్యారు. 11న బండి సంజయ్ పుట్టిన రోజును పురస్కరించుకుని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివే పదో తరగతి విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. కరీంనగర్ జిల్లాలో టెన్త్ చదివే పిల్లలు 3,096 మంది ఉన్నారు.కరీంనగర్ తోపాటు రాజన్న సిరిసిల్లలో 3,841, జగిత్యాల జిల్లాలో 1,137, సిద్దిపేటలో 783, హన్మకొండ జిల్లాలో 491 మంది.. మొత్తం కలిపి 9,348 మంది బాలబాలికలు పదో తరగతి చదువుతున్నారు. ఇక కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో 66 డివిజన్లు ఉన్నాయి. ఒక్కో డివిజన్ కు 50 చొప్పున సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. వీటితోపాటు ఒక్కో మండలానికి వంద చొప్పున సైకిళ్లను అదనంగా పంపిణీ చేయనున్నారు.అలాగే హుజూరాబాద్, జమ్మికుంట, హుస్నాబాద్, సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి, కొత్తపల్లి మున్సిపాలిటీల పరిధిలో ఒక్కో వార్డుకు 50 మంది విద్యార్థులకు చొప్పున సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. ఇక ఒక్కో గ్రామ పంచాయతీలో 10 నుండి 25 సైకిళ్ల చొప్పున పంపిణీ చేయనున్నారు. అయితే తొలి దశలో 5 వేల సైకిళ్లను ఈనెల 8 వ తేదీన పంపిణీ చేసేందుకు బండి సంజయ్ టీమ్ సిద్ధమైనట్లు సమాచారం. ఇక ఒక్కో సైకిల్ ను రూ.4 వేల చొప్పున కొనుగోలు చేస్తున్నారు. సైకిల్ రాడ్ కు ఒకవైపు ప్రధాని నరేంద్ర మోదీ ఇంకోవైపు బండి సంజయ్ ఫోటోను ముద్రించనున్నారు.సాధారణంగా ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల్లో అధికంగా పేద, మధ్యతరగతి వర్గానికి చెందినవారే ఉంటారు. ఇంటి నుండి స్కూల్ కు వెళ్లడానికి ఇబ్బందులు పడుతుంటారు. ఆటోలు, బస్సుల్లో వెళ్లే స్తోమత ఉండదు. ఇక టెన్త్ క్లాస్ విద్యార్థులకు స్కూల్ అయిపోయాక స్పెషల్ క్లాసులు అని ఉంటాయి. దీంతో ఎక్కువ సమయం స్కూల్ లోనే ఉండాల్సి వస్తుంది. ఈ క్రమంలో విద్యార్థులకు సైకిళ్లను అందించాలని బండి సంజయ్ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

# 208 కిలోల బంగారు ఆభరణాలతో జగన్నాథుడికి 'సునా భేషా'

**పూరీలో అరుదైన ఘట్టం ఆవిష్కృతం , పూరీలో కొనసాగుతున్న రథయాత్ర ఉత్సవాలు**

**జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రకు 208 కిలోల బంగారు ఆభరణాలతో అలంకరణ**



ఒడిశాలోని పూరీ క్షేత్రంలో జగన్నాథుడి రథయాత్ర కన్నుల పండవగా జరుగుతోంది. దేశవిదేశాల నుంచి లక్షలాది భక్తులు ఈ రథయాత్రను చూసేందుకు పోటెత్తుతున్నారు. అయితే పూరిలో జరిగే వార్షిక రథయాత్ర ఉత్సవంలో అరుదైన ఘట్టం ఆదివారం ఆవిష్కృతమవ్వనుంది. 'సునా భేషా' ఆచారం జరగనుంది. ఈ సందర్భంగా జగన్నాథుడు, అయన సోదరుడు బలభద్రుడు, సోదరి దేవి సుభద్రలను 208 కిలోల బంగారు ఆభరణాలతో అలంకరించనున్నారు. ఈ క్రమంలో అసలు 'సునా భేషా' అంటే ఏమిటి? ఇది ఎప్పుడు జరుగుతుంది? ప్రత్యేకలేంటి? తదితర విషయాలు ఈటీవీ భారత్ స్పెషల్ స్టోరీలో తెలుసుకుందాం.

**'సునా భేషా' అంటే ఏమిటి?**

జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రతల దేవతామూర్తులకు బంగారు ఆభరణాలతో అలంకరించి రథంపై ఊరేగించడాన్ని 'సునా భేషా'గా పిలుస్తారు. ఈ ఆచారం సాయంత్రం 6.30 నుంచి రాత్రి 11 గంటల వరకు భక్తులు వీక్షించవచ్చు. 'సునా భేషా' సమయంలో దేవుళ్లను 208 కిలోల బంగారు ఆభరణాలతో అలంకరిస్తారు. జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రలకు బంగారం, వజ్రం, వెండి, ఇతర విలువైన లోహాలతో సహా దాదాపు 30 రకాల ఆభరణాలతో అలంకరిస్తారు.

**పూరీ జగన్నాథుని బంగారు ఆభరణాలు**

**565 ఏళ్ల క్రితం నాటి ఆచారం**

"1460లో రాజు కపిలేంద్ర దేబ్ కాలంలో సుమారు 138 డిజైన్ల ఆభరణాలను 'సునా భేషా'లో ఉపయోగించారు. నేటికీ ఈ ఆచారంలో దాదాపు 208 కిలోల బంగారు ఆభరణాలు వాడుతున్నారు. కానీ, అవి పూర్తిగా బంగారంతో చేసినవి కాదు. బంగారం, వెండి, వజ్రాలు, ఇతర లోహాల వంటి విలువైన రాళ్ల మిశ్రమంతో చేసిన ఆభరణాలు. అయితే బంగారం ఆభరణాలు ఎంత బరువైనవో కచ్చితమైన అంచనా లేదు. ఒడిశాలో ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనలో సునా భేషాలో బంగారు ఆభరణాల వాడకంపై రికార్డులు అందుబాటులో ఉన్నాయి. కానీ ఆచారంలో ఉపయోగించిన బంగారం బరువు గురించి ప్రస్తావించలేదు. రథయాత్ర సమయంలో రథాలపై సునా భేషాకు ముందు ప్రతి ఏటా బంగారు ఆభరణాలను పునరుద్ధరించడం జరుగుతుంది. గత కొన్నేళ్లుగా భక్తుల నుంచి స్వామి ఖజానాకు దాదాపు 50 కిలోల బంగారం అందుతోంది" అని రచయిత, శ్రీ జగన్నాథ్ సంస్కృతి పరిశోధకుడు భాస్కర్ మిశ్రా తెలిపారు.

# సంపాదకీయం

## విద్యాధామాల్లో రెక్కలు తెగుతున్న స్వేచ్ఛ

ప్రతి ప్రశ్నకు సమాధానం కోసం మనం ఎఐను ఆశ్రయిస్తున్నప్పుడు సరైన ప్రశ్న అడిగేందుకు ఎఐ సహాయాన్ని పొందలేమూ? అశోక విశ్వవిద్యాలయ విద్యా కుటుంబానికి చెందిన బిభ్‌చందాని లేఖను చదివినప్పుడు నా మనసులో మెదిలిన మొదటి ఆలోచన అది. బిభ్‌చందాని బహిరంగంగా వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలతో నేను విభేదిస్తున్నప్పటికీ ఆయన లేఖను సానుభూతితో చదివాను. ప్రథమ శ్రేణి లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధిపరిచేందుకు, నిజంగా లాభాపేక్ష లేకుండా సకల వసతులు, సదుపాయాలు సమకూర్చిన అశోక విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు ప్రతి ఒక్కరి, ముఖ్యంగా దాని నుంచి తమ పిల్లలు లబ్ధి పొందుతున్న నా లాంటి తల్లిదండ్రుల గౌరవానికి సంపూర్ణంగా అర్హులు. బిభ్‌చందాని ఒక అస్పష్టమైన, తప్పుడు తార్కికతతో కూడిన ప్రశ్న అడగడం నాకు విచారం కలిగించింది. 'లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయాలు అన్నీ స్వతస్సిద్ధంగా క్రియాశీలమైనవా? క్రియాశీలత వాటి ముఖ్య కర్తవ్యమా?' కాదు అనేదే దీనికి ఇవ్వగల సమాధానం. అన్ని విశ్వవిద్యాలయాలు ఒకేలా ఎలా ఉంటాయి? ఇతర విశ్వవిద్యాలయాలు వ్యవహరిస్తున్న తీరుతెన్నులు 'అశోక'కు ఆదర్శమూ, ప్రమాణమూ ఎలా అవుతాయి? ఏది ఏమైనప్పటికీ ఒక విశ్వవిద్యాలయం స్వాభావిక క్రియాశీలతతో వ్యవహరించడమంటే ఏమిటి? విశ్వవిద్యాలయం ఒక సంస్థగా క్రియాశీల కార్యకర్తగా వ్యవహరించడం హాస్యాస్పదంగా ఉండదూ? బిభ్‌చందాని ఈ ప్రశ్నను, తాను ధర్మకర్తగా ఉన్న విశ్వవిద్యాలయంలోని వందలాది అధ్యాపకుల%-% దేశంలోనే అత్యుత్తమమైనవారు%-% ను కాకుండా ఒక చాట్ బాక్స్‌ను అడగడం నన్ను విస్మయపరిచింది. బిభ్‌చందాని అడగవలసిన ప్రశ్నలు: లిబరల్ ఆర్ట్స్ విద్య తన స్వభావ రీత్యా ఏదో ఒక విధమైన క్రియాశీలతను ప్రోత్సహిస్తుందా? అయినప్పుడు లిబరల్ ఆర్ట్స్ విద్యను బోధించే విశ్వవిద్యాలయం ఆ క్రియాశీలతతో ఎలా వ్యవహరించాలి? సమాజాన్ని బాధిస్తున్న సమస్యలను విశ్వవిద్యాలయ పాఠ్యాంశాలు, బోధనా పద్ధతులలో చేర్చడం ద్వారా వాటి పరిష్కారానికి క్రియాశీలంగా పని చేయాలా? అటువంటి నిమగ్నతను కేంపస్ సంస్కృతిలో ప్రోత్సహించాలా? కేంపస్‌లోను, కేంపస్ వెలుపల అటువంటి క్రియాశీల కార్యకలాపాలలో పాల్గొనేందుకు అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బందిని అనుమతించాలా? ఇవన్నీ ఏ సంస్థకు అయినా, ముఖ్యంగా ఏ విద్యా సంస్థకు అయినా సాధారణ ప్రశ్నలే. ఉత్తమ విద్య ఏదైనా విద్యార్థులలో జిజ్ఞాసను పెంచాలి. ఉత్సుకత, ప్రశ్నించడం, విశాల దృక్పథం, విమర్శనాత్మక ఆలోచన, శ్రద్ధ, సృజనాత్మకతతో కూడిన విచారణ స్ఫూర్తిని పెంపొందించాలి. గ్రహించిన జ్ఞానాన్ని ప్రశ్నించడాన్ని, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అధికారాన్ని నిలదీయడాన్ని నేర్పాలి. విద్య స్వతస్సిద్ధంగా విధ్వంసకమైనదని బ్రెజీలియన్ విద్యావేత్త, తత్వవేత్త %ఘ్రుబశ్రీశీ ఖీతీవఱతీవ% అన్నారు. ఈ విద్యా ధర్మాన్ని లిబరల్ ఆర్ట్స్ విద్య మరింత ముందుకు తీసుకెళుతుంది. తమ విమర్శనాత్మక ఆలోచనను సొంత జీవితాలకు, సమాజానికి వర్తింపచేసేలా విద్యార్థులను పురిగొల్పుతుంది. అందుకు అవసరమైన శిక్షణనిస్తుంది. తమలోను, తోటివారిలోను ఉన్న దురభిప్రాయాలు, సమాజంలోని ఆధిపత్యవర్గాల ప్రత్యేక హక్కులను ప్రశ్నించేలా చేస్తుంది. ప్రొఫెసర్ అలీఖాన్ మహమూదాబాద్ లాంటి రాజనీతి శాస్త్ర విద్యార్థులు, అధ్యాపకులు ఈ విషయంలో మరింత ముందుంటారు. రాజకీయ అధికార ప్రాబల్య ప్రాభవాలను నిత్యం నిశితంగా ప్రశ్నించడం వారి మేధో కర్తవ్యం కదా. లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం దేనికైనా వేయవలసిన ప్రశ్న ఇది: 'తన బోధనకు ముందున్న పరిస్థితులు, బోధన పర్యవసానాలతో విశ్వవిద్యాలయం ఎలా వ్యవహరించాలి? ఈ విద్యను బోధించేవారు విమర్శనాత్మకంగా, నిష్పాక్షికంగా, విశాల దృక్పథంతో ఆలోచించగలిగినవారు అయినప్పుడే నాణ్యమైన లిబరల్ ఆర్ట్స్ విద్య సమకూరుతుంది. బోధనా సంస్థ భావాల స్వేచ్ఛా వినిమయాన్ని ప్రోత్సహించడమనేది కూడా చాలా ముఖ్యం. మానవీయ శాస్త్రాల విద్య సొంత నిర్ణయాలు తీసుకోగల సామర్థ్యమున్నవారిని, తమ విశ్వాసాలకు అనుగుణంగా నిజజీవితంలో ప్రవర్తించగల దృఢ వ్యక్తిత్వమున్న వారిని రూపొందించేదిగా ఉండాలి. వ్యక్తుల వాస్తవ జీవితాలు, సమాజ సమష్టి జీవితం సంక్లిష్టమైనవి. అవి విసిరే సమస్యలు, సవాళ్లను క్రియాశీలంగా ఎదుర్కొనేందుకు అనుమతించకుండా, అందుకు దోహదం చేయకుండా ఒక లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంతో సహా ఏ విశ్వవిద్యాలయమైనా తన విద్యా బోధన విధ్యుక్త ధర్మాన్ని పరిపూర్తి చేయగలదా? సమాజ సమస్యల పరిష్కారానికి క్రియాశీల కృషిని పౌర ధర్మంగా గౌరవించాలి. ఇదే క్రియాశీలత అయితే లిబరల్ ఆర్ట్స్ విద్య, క్రియాశీలత మధ్య బొడ్డుతాడు సంబంధమున్నదని గుర్తించాలి, అంగీకరించాలి. ఒక విశ్వవిద్యాలయం ఏదో ఒక తరహా పక్షపాతాన్ని పెంపొందించాలని నేను చెప్పడం లేదు. పోటీ దృక్పథాలు, భావజాలాలకు సమ ప్రాధాన్యం లభించేలా చూడాలి. మహమూదాబాద్ లాంటి అధ్యాపకుల రాజకీయ విశ్వాసాలు చర్చనీయాంశాలుగా ఉన్నంతవరకు అవి విద్యకు ఆటంకం కాబోవు. పక్షపాత దృక్పథంతో సిద్ధాంతాలను విద్యార్థుల మనసుల్లోకి ఎక్కించడం, వాటిని సహజ వివేకంగా ఆమోదించడం సరికాదు, అటువంటి క్రియాశీలతకు నియమ నిబంధనలు ఉండాల్సిన అవసరమున్నది. సంస్థాగత ప్రదేశాలలో ఏ తరహా, ఏ రీతి క్రియాశీలతను అనుమతించాలి, ప్రోత్సహించాలి అనే విషయమై విశ్వవిద్యాలయాలు స్పష్టమైన హద్దులు ఏర్పరచుకోవచ్చు. అయితే విమర్శనాత్మక ఆలోచనను, పౌర చర్య (సివిక్ యాక్షన్)ను వేరుపరచడం వల్ల లిబరల్ ఆర్ట్స్ విద్య పరమ లక్ష్యమే నిష్ఫలమవుతుంది. ప్రత్యామ్నాయ దృక్కోణాలను

## ఎవరెంత చెడగొట్టాలని చూసినా..!



ఎమర్జెన్సీ విధింపులో కీలక పాత్రధారైన సిద్ధార్థ శంకర్ రే, షా కమిషన్ ముందు ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా సాక్ష్యమిచ్చి బయటకు వస్తూ, అదే రోజు విచారణకు హాజరవుతున్న మాజీ ప్రధానికి ఎదురుపడి 'ఇవాళ మీరెంతో అందంగా కనపడుతున్నార'ని అనగానే, 'అవును నువ్వు ఎంత చెడగొట్టాలని చూసినా కూడా..' అని ఇందిరా గాంధీ ఘాటుగా బదులిచ్చి కమిషన్ విచారణ గదిలోకి వెళ్లిపోయిందట. బుధవారం బూర్గుల భవన్ ముందున్న రోడ్లన్నింటినీ ముంచేసిన జన ప్రవాహాన్ని గమనించిన తర్వాత కుసంస్కార సర్కార్ ఎన్ని విశ్వప్రయత్నాలు చేసినా, కేసీఆర్ కీర్తికి ఇసుమంత కళంకం కూడా అంటించజాలదని అర్థమైపోయింది. ఎర్రవల్లి నుంచి కేసీఆర్ వెళ్లకముందే బీఆర్కే భవన్ ముందు ఇసుకేస్తే రాలనంత జనం పోగయ్యారు. నినాదాలు చేస్తూ, మధ్యలో సర్కార్‌కు శాపనార్థాలు పెడుతూ ఊగిపోతున్నారు. ఆ జనంలో నాకెదురుపడ్డ కొల్లాపూర్ నియోజకవర్గంలోని సోమశిల గ్రామం నుంచి వచ్చిన జములయ్య 'రైతు రెక్కల కష్టం చూసే సీఎం ఎవడైనా ఇట్ల కోడీకలు లెక్క పెడతడా?, ఒకవేళ పది పైన పడ్డ అటీటైెందాన్ని సరిచేస్తడు గాని' అని విషాచరణ నడిపిస్తున్న రేవంత్ సర్కార్‌ను ఈసడించుకున్నడు. శ్రీశైలం జలాశయ బ్యాక్ వాటర్ ముంపు గ్రామమైన, ఎన్నో పోరాటాలు, సంచలన విషాదాల గతాన్ని కలిగిన సోమశిల నుంచొచ్చిన సీఎం సొంత జిల్లా సామాన్యుడెంత లోతుగా ఆలోచిస్తున్నాడో కదా?. అదీ జీవితం నేర్పిన అనుభవం, సంఘర్షణ అలవర్చిన పరిజ్ఞానం. అందుకే నీటి అవసరాన్ని ఒక్క వాక్యంలో వెల్లడించాడు. కేసీఆర్ ఘోష్ కమిషన్ విచారణకు హాజరవుతాడా లేదా? హాజరైతే ఎం చెప్తాడు? ఈ ఉబలాటం కాంగ్రెస్ పార్టీ పెద్దలకు మాత్రమే ఉండింది. ఏడాదిన్నరగా కమిషన్‌లపై ఆశలు పెంచుకొని, కాంగ్రెస్ సర్కార్ పెంచుకున్న రాజకీయ ఊహలను గమనించిన రాష్ట్రంలోని రైతులు మాత్రం పూర్తిగా భిన్నాభిప్రాయాన్ని స్థిరపరుచుకొని ఉన్నారు. అదే బూర్గుల భవన్ పరిసరాల్లో, తెలంగాణ రాష్ట్ర పల్లెల్లో బుధవారం ప్రస్ఫుటంగా కనిపించింది. అసలు తెలంగాణ భౌగోళికంగానే కాక సామాజికంగా కూడా దేశంలో భిన్నమైన చారిత్రక వాస్తవికతను కలిగి ఉన్నదని అర్థం చేసుకునే లోతైన దృక్పథం కాంగ్రెస్ సర్కార్‌కు ఎక్కడిది? అందుకే ప్రభుత్వ లక్ష్యాలు, పాలనా వ్యవస్థ నిర్వహణ తదితర మౌలిక అంశాల్లోనే తప్పటడుగులు వేసింది. కాకతీయులు ముందుచూపుతో నిర్మించిన తెలంగాణలో గొలుసుకట్టు చెరువుల వంటి నీటి వనరుల నిర్మాణాలను మనం మరే ఇతర రాష్ట్రాల్లో చూడలేం. కాళేశ్వరంపై ఏడాదిన్నర కాలంగా అనేక కోణాల్లో చర్చ జరిగింది. అలాగే మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలపైనా సర్కార్ ఎంత విష ప్రచారం చెయ్యాలో అంతా చేసేసింది. అన్నీ విన్న తర్వాతే, రెండు ప్రభుత్వాలను పోల్చుకున్న తర్వాతే ప్రజలు స్పష్టాతి స్పష్టంగా మళ్లీ కేసీఆర్ కావాలనే నిర్ణయానికి వచ్చేశారు. చెరువులు, వాటి దీర్ఘకాలిక ఆర్థిక, సామాజిక లక్ష్యాల పట్ల స్పష్టమైన శాస్త్రీయ దృక్పథం ఉందికాబట్టే ఆనాడే వ్యయాలు, లాభాల అంచనాల పరిధిని దాటి గొలుసుకట్టు చెరువులు నిర్మించారు. అవి సాధించిన దీర్ఘకాలిక ఫలితాలను ఏ లెక్కల్లో ప్రస్తుత సర్కార్‌లు అంచనా వేయగలవు? అవి ఏ ప్రభుత్వాలకు అందని, ప్రజల జీవితానుభవంలో ఇమిడిపోయిన అనునిత్య ఆధారిత నిర్మాణాలుగా మారాయి. కానీ, తెగిపోయిన, పూడిపోయిన ఏ కొన్ని చెరువులనో పరిగణనలోకి తీసుకొని కాకతీయుల శ్రమ వెనుక మరేదో ప్రయోజనం దాగి ఉన్నదని నిందించడం మూర?త్వమే అవుతుంది కదా! విజ్ఞులైన, జనాల పట్ల పట్టింపున్న కేసీఆర్ లాంటి పాలకులు మిషన్ కాకతీయ లాంటి పథకం ద్వారా తిరిగి వాటికి జీవం పోసి, కాళేశ్వరం వంటి వాటితో అమరత్వం కల్పించి, సామాజిక శాశ్వత సంపదగా స్థిరపరుస్తారు.అంతేకానీ, రేవంత్ సర్కార్‌లా సాంకేతిక లోపాలనో, ఒకటో రెండో నిర్మాణానంతర ప్రమాదాలనో అడ్డం పెట్టుకొని ప్రజల వారసత్వ వనరులను, నిర్మాణాలను శిథిలమయ్యేలా కుట్రలు చేయరు. రేవంత్ సర్కార్ ఎంచుకున్న విధ్వంసక విధానమే స్వల్పకాలంలో హాస్యాస్పద సర్కార్‌గా నవ్వులపాలైపోవడానికి కారణమైంది. చరిత్రలో చాలా ప్రభుత్వాలు పాలనలో విఫలమవుతుంటాయి కానీ, కాంగ్రెస్ గవర్నమెంట్ మాత్రం ఫెయిల్యూర్ గానే కాక, జనం దృష్టిలో జోకర్ గవర్నమెంట్‌గా ముద్రపడిపోయింది. సుదీర్ఘకాలం అమానవీయ ధోరణితో ఏలిన సర్కార్‌లు, తెలంగాణలో అమలుచేసిన విధ్వంసక నమూనా వల్ల ఎంత నెత్తురు పారిందో, ఎన్ని వేలమంది విలువైన జీవితాలను కోల్పోయారో నాయకులు మరిచిపోయినా ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరు. కొన్నిసార్లు జనాభిప్రాయంలో తొట్రుపాటు దొర్లొచ్చు కానీ బేరీజు వేసుకున్న తర్వాత స్థిరమైన అభిప్రాయానికే వస్తారు. దానివల్లనే మొన్న బూర్గుల భవన్ ముందు హుస్నాబాద్ నుంచి వచ్చిన లక్ష్మీ నారాయణ 'చేతబడి చేసినట్టు చెరువులు పాడుపడ్డ నాడు పడిన కష్టాలు కాంగ్రెస్ సర్కారొల్లకేం ఎరుక? కేసీఆర్ రాకుంటే తెలంగాణ వల్లకాడయ్యేపోయేది' అని మా అందరితో గట్టిగా అరుస్తూ పంచుకున్నాడు. ఆ మాటకొస్తే వానకాలం పంట పనులు ప్రారంభమైన సందర్భంగా పొలాల్లో, అవసరాలల్లో కలుస్తున్న గ్రామాలు కేసీఆర్ పేరు తీయకుండా ఒళ్లు వంచడమే లేదు. అదే సమయంలో హీరో గురించి చర్చిస్తున్న సందర్భంలో విలన్ వికృతాలు కూడా మాటల్లో దొర్లినట్టు రేవంత్ ప్రభుత్వ పనితనంపై కూడా ముచ్చటించుకుంటున్నారు. ఎక్కడ గుమిగూడినా గుడ్డి సర్కార్‌ను దునుమాడుతూనే ఉన్నారు. ఇటీవల సర్కార్ సన్నబియ్యం కోసం క్యూలో నిలబడిన రైతులు మూకుమ్మడిగా రేవంత్ రెడ్డి సర్కార్‌పై ఎలా దుమ్మెత్తి పోస్తున్నారో వాళ్ల మధ్యలో ఉండి వినొచ్చిన హాలియా మండల వాసి సైదులు మొన్న ఒక మిత్రుడి పెళ్లిలో వివరిస్తుంటే ఆశ్చర్యం కలిగింది. ఈ హస్తం ప్రభుత్వం ఏ తాయిలాలు పంచినా, విరిగిన ప్రజల మనసులను తిరిగి గెలుచుకోలేదన్నది క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎవరికైనా సులభంగానే అర్థమైపోతున్నది. రాష్ట్ర రైతుల అవసరాలను పట్టించుకోకపోగా, కేసీఆర్‌పై కక్షసాధింపు చర్యలకు దిగుతుండటం కూడా తెలంగాణ పల్లెల్లో ప్రభుత్వంపై వికారాన్ని పెంచుతున్నది. పైగా తుమ్మల వంటి అహంకార, పొంగులేటి వంటి అక్రమార్జిత మంత్రులు కాళేశ్వరం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలపై నిత్యం నోరు పారేసుకోవడం వల్ల కూడా ప్రజల్లో కాంగ్రెస్ సర్కార్‌పై వెగటు పెరగటానికి కారణం అవుతున్నాయి. కాళేశ్వరంపై ఏడాదిన్నర కాలంగా అనేక కోణాల్లో చర్చ జరిగింది. అలాగే మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలపైనా సర్కార్ ఎంత విష ప్రచారం చెయ్యాలో అంతా చేసేసింది. అన్నీ విన్న తర్వాతే, రెండు ప్రభుత్వాలను పోల్చుకున్న తర్వాతే ప్రజలు స్పష్టాతి స్పష్టంగా మళ్లీ కేసీఆర్ కావాలనే నిర్ణయానికి వచ్చేశారు. దేశంలో ఇందిరాగాంధీ, అద్వానీ, పీవీ, కరుణానిధి, ఎన్టీఆర్ అంతెందుకు మోదీ, అమిత్ షా ఇలా అనేకమంది నేతలు వివాదాస్పద తీవ్ర ఆరోపణలపై కమిషన్‌ల విచారణకు హాజరయ్యారు. బహుశా తొలిసారి బహుళ ప్రజా ప్రయోజన భారీ చారిత్రక పథకం అమలుపరిచి కేసీఆర్ కమిషన్ విచారణకు హాజరయ్యారు. జస్టిస్ షా కమిషన్ నుంచి రంజిత్ సింగ్ సర్కారియా కమిషన్ వరకు సాగిన విచారణలు లక్ష్యాలు ప్రత్యేకమైనవి. కానీ, తెలంగాణ రాష్ట్రంలో ఘోష్ కమిషన్ విచారణే సామాజిక, సామూహిక ప్రయోజనానికి, నేరాన్ని ఆపాదించే దిశగా నడుస్తున్నది. ఘోష్ కమిషన్ ఘోస్ట్ గవర్నమెంట్ కనుసన్నల్లోనే ఒకవేళ తుది నివేదిక రూపొందిస్తే, భవిష్యత్ సర్కార్‌లకు ఫ్యాక్షన్ సంస్కారాన్ని అందించిన అన్యాయ ప్రక్రియగా అపఖ్యాతి మూటగట్టుకుంటుంది. ఘోష్ కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరైన బుధవారం సాయంత్రమే ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో వెళ్లగక్కిన అక్కసును పరిశీలిస్తే, సర్కార్ విషాచరణ ఎవరికైనా అసహ్యం కలిగించకమానదు. ఈ తతంగాలెన్ని నడిచినా, తెలంగాణ తలరాతను మార్చిన నిర్మాతగా కేసీఆర్ చరిత్రను ఇంకా బలంగా చర్చలో ఉంచగలవే గానీ పలుచన చెయ్యజాలవు.

ఎమర్జెన్సీ విధింపులో కీలక పాత్రధారైన సిద్ధార్థ శంకర్ రే, షా కమిషన్ ముందు ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా సాక్ష్యమిచ్చి బయటకు వస్తూ, అదే రోజు విచారణకు హాజరవుతున్న మాజీ ప్రధానికి ఎదురుపడి 'ఇవాళ మీరెంతో అందంగా కనపడుతున్నార'ని అనగానే, 'అవును నువ్వు ఎంత చెడగొట్టాలని చూసినా కూడా..' అని ఇందిరా గాంధీ ఘాటుగా బదులిచ్చి కమిషన్ విచారణ గదిలోకి వెళ్లిపోయిందట. బుధవారం బూర్గుల భవన్ ముందున్న రోడ్లన్నింటినీ ముంచేసిన జన ప్రవాహాన్ని గమనించిన తర్వాత కుసంస్కార సర్కార్ ఎన్ని విశ్వప్రయత్నాలు చేసినా, కేసీఆర్ కీర్తికి ఇసుమంత కళంకం కూడా అంటించజాలదని అర్థమైపోయింది. ఎర్రవల్లి నుంచి కేసీఆర్ వెళ్లకముందే బీఆర్కే భవన్ ముందు ఇసుకేస్తే రాలనంత జనం పోగయ్యారు. నినాదాలు చేస్తూ, మధ్యలో సర్కార్‌కు శాపనార్థాలు పెడుతూ ఊగిపోతున్నారు. ఆ జనంలో నాకెదురుపడ్డ కొల్లాపూర్ నియోజకవర్గంలోని సోమశిల గ్రామం నుంచి వచ్చిన జములయ్య 'రైతు రెక్కల కష్టం చూసే సీఎం ఎవడైనా ఇట్ల కోడీకలు లెక్క పెడతడా?, ఒకవేళ పది పైన పడ్డ అటీటైెందాన్ని సరిచేస్తడు గాని' అని విషాచరణ నడిపిస్తున్న రేవంత్ సర్కార్‌ను ఈసడించుకున్నడు. శ్రీశైలం జలాశయ బ్యాక్ వాటర్ ముంపు గ్రామమైన, ఎన్నో పోరాటాలు, సంచలన విషాదాల గతాన్ని కలిగిన సోమశిల నుంచొచ్చిన సీఎం సొంత జిల్లా సామాన్యుడెంత లోతుగా ఆలోచిస్తున్నాడో కదా?. అదీ జీవితం నేర్పిన అనుభవం, సంఘర్షణ అలవర్చిన పరిజ్ఞానం. అందుకే నీటి అవసరాన్ని ఒక్క వాక్యంలో వెల్లడించాడు. కేసీఆర్ ఘోష్ కమిషన్ విచారణకు హాజరవుతాడా లేదా? హాజరైతే ఎం చెప్తాడు? ఈ ఉబలాటం కాంగ్రెస్ పార్టీ పెద్దలకు మాత్రమే ఉండింది. ఏడాదిన్నరగా కమిషన్‌లపై ఆశలు పెంచుకొని, కాంగ్రెస్ సర్కార్ పెంచుకున్న రాజకీయ ఊహలను గమనించిన రాష్ట్రంలోని రైతులు మాత్రం పూర్తిగా భిన్నాభిప్రాయాన్ని స్థిరపరుచుకొని ఉన్నారు. అదే బూర్గుల భవన్ పరిసరాల్లో, తెలంగాణ రాష్ట్ర పల్లెల్లో బుధవారం ప్రస్ఫుటంగా కనిపించింది. అసలు తెలంగాణ భౌగోళికంగానే కాక సామాజికంగా కూడా దేశంలో భిన్నమైన చారిత్రక వాస్తవికతను కలిగి ఉన్నదని అర్థం చేసుకునే లోతైన దృక్పథం కాంగ్రెస్ సర్కార్‌కు ఎక్కడిది? అందుకే ప్రభుత్వ లక్ష్యాలు, పాలనా వ్యవస్థ నిర్వహణ తదితర మౌలిక అంశాల్లోనే తప్పటడుగులు వేసింది. కాకతీయులు ముందుచూపుతో నిర్మించిన తెలంగాణలో గొలుసుకట్టు చెరువుల వంటి నీటి వనరుల నిర్మాణాలను మనం మరే ఇతర రాష్ట్రాల్లో చూడలేం. కాళేశ్వరంపై ఏడాదిన్నర కాలంగా అనేక కోణాల్లో చర్చ జరిగింది. అలాగే మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలపైనా సర్కార్ ఎంత విష ప్రచారం చెయ్యాలో అంతా చేసేసింది. అన్నీ విన్న తర్వాతే, రెండు ప్రభుత్వాలను పోల్చుకున్న తర్వాతే ప్రజలు స్పష్టాతి స్పష్టంగా మళ్లీ కేసీఆర్ కావాలనే నిర్ణయానికి వచ్చేశారు. చెరువులు, వాటి దీర్ఘకాలిక ఆర్థిక, సామాజిక లక్ష్యాల పట్ల స్పష్టమైన శాస్త్రీయ దృక్పథం ఉందికాబట్టే ఆనాడే వ్యయాలు, లాభాల అంచనాల పరిధిని దాటి గొలుసుకట్టు చెరువులు నిర్మించారు. అవి సాధించిన దీర్ఘకాలిక ఫలితాలను ఏ లెక్కల్లో ప్రస్తుత సర్కార్‌లు అంచనా వేయగలవు? అవి ఏ ప్రభుత్వాలకు అందని, ప్రజల జీవితానుభవంలో ఇమిడిపోయిన అనునిత్య ఆధారిత నిర్మాణాలుగా మారాయి. కానీ, తెగిపోయిన, పూడిపోయిన ఏ కొన్ని చెరువులనో పరిగణనలోకి తీసుకొని కాకతీయుల శ్రమ వెనుక మరేదో ప్రయోజనం దాగి ఉన్నదని నిందించడం మూర?త్వమే అవుతుంది కదా!

## మళ్లీ చేయి చాపుడేనా?



ఈయేడు కాలం జర జల్దే జేసేటట్టున్నది. ఆయిటి పూనంగ మల్ల రైతులు పత్తిత్తనాలకు, మక్కిత్తనాలకు దుకాణాలల్లకు ఉరుకాలే. కాలానికి ఎనుకకు పోకుండా ముందుబడి ఇత్తనాలు తేవాలంటే జేబుల గవ్వక్కలు ఉండాలె! కానీ, మల్లొచ్చే పంటకు పెట్టుబడి ఎట్ల తేవాల్నో తెలియక తెలంగాణ రైతన్న తండ్లాడుతుండు. కష్ట సమయంలో రైతు పెట్టుబడిసాయం కోసం ప్రభుత్వం మీద ఆశ పెట్టుకుందామన్న ఆడున్నది కేసీఆర్ ప్రభుత్వం కాదాయె. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నన్ని నాళ్లు, కరోనా కష్టకాలంలోనూ రైతుబంధు వేసిన్రు. ఆశలు చూపి అందలమెక్కిన రేవంత్‌రెడ్డి పాలనలో రైతన్నలకు దిక్కుమొక్కు లేకుండాపోయింది. గత రెండుసార్లు ఇచ్చామా అంటే ఇచ్చామన్నట్టు రైతు బంధు సాయం చేశారు. ఈసారి మొత్తానికే మంగళం పాడేందుకు సిద్ధమయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పుల విషపు కోరల్లో చిక్కుకొని ఉరికొయ్యలకు వేలాడిన తెలంగాణ రైతున్నలు ఎందరో. ఆరుగాలం కష్టపడి పండించిన పంట అప్పులోనికి సరిపోలేదనే ఆవేదనతో పురుగు మందు డబ్బాలకు బలైన రైతుల దుస్థితిని ఉద్యమ నాయకుడు కేసీఆర్ కండ్లారా చూశారు. అందుకే స్వరాష్ట్రాన్ని సాధించాక రైతుబంధు పథకాన్ని ప్రారంభించారు. మొత్తంగా 11 విడతల్లో లక్షల మంది రైతుల ఖాతాల్లో మొత్తం రూ.72,910 కోట్లు జమచేశారు. నాడు బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఈ పథకంపై అవాకులు, చెవాకులు పేలారు. బడా రైతులకు ఎక్కువగా సాయం అందుతున్నదని విమర్శలు చేసినా.. 90 శాతం (42 లక్షలు) ఉన్న రెండెకరాల్లోపు సన్నకారు రైతులకు జరుగుతున్న మేలు వైపే కేసీఆర్ మొగ్గుచూపారు కేసీఆర్ రైతు బంధు పథకం రైతుల విషయంలో ముమ్మాటికీ గేమ్ ఛేంజరే. రైతు బంధు పథకం అమలు ద్వారా తెలంగాణల రైతులకు అప్పుల బాధలు తప్పాయని అనేక సర్వేలు, నివేదికలు చెప్పినయి. ఇంకా చెప్పాలంటే ప్రపంచ దేశాల్లో రైతుల సంక్షేమం కోసం తీసుకొచ్చిన 20 వినూత్న పథకాల్లో మన రైతుబంధు పథకం కూడా ఒకటని ఐక్యరాజ్య సమితి గుర్తించడం గర్వకారణం. పరాయి పాలనలో తెలంగాణ ఎవుసం ఆకలి చావులు, అప్పులు, ఆత్మహత్యలకు నిలయంగా చేసిండ్రనే గదా నాడు కేసీఆర్ పోరాడారు. రాష్ట్రాన్ని సాధించి ఎవుసాన్ని బాగుచేసిన్రు. అప్పులు తెచ్చుకునే కాడి నుంచి అప్పులు ఇచ్చే కాడికి రైతన్నలను చేర్చిన్రు. అట్లాంటి మన తెలంగాణ ఎవుసాన్ని మార్పు పేరుతో కాంగ్రెస్ ఏమార్చింది. 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎకరానికి రూ.15 వేలు రైతు భరోసా ఇస్తానని నమ్మబలికి మోసం చేసింది. ఆఖరుకు మాటమార్చి ఇస్తామన్న రూ.12 వేలకు ఎగనామం పెట్టి నయవంచన చేస్తున్నది. గత అర్ధ శతాబ్దానికి పైగా తెలంగాణ వెనుకబాటుకు కారణమైన కాంగ్రెస్ మళ్లా ఇప్పుడు సంక్షోభం వైపునకు నడిపిస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో రాష్ట్ర రైతాంగం మళ్లీ అప్పుల మొఖాన చూడాల్సిన పరిస్థితి వచ్చింది. లక్షల రైతు కుటుంబాలకు ధీమాగా మారిన పెట్టుబడి సాయాన్ని స్వార్థ రాజకీయాలకు బలిచేయడం సరికాదు. ఈ సీజన్‌లోనైనా అదును దాటకముందే పెట్టుబడిసాయం అందించాలె.

## సంపన్న దేశం- నిరుపేద ప్రజలు




భారత్ ఈ ఏడాది ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ఐఎంఎఫ్ అంచనా వేస్తున్నది. ప్రస్తుతం నాలుగో స్థానంలో ఉన్న జపాన్‌ను భారత్ దాటేస్తుందని ఓ నివేదికలో వెల్లడించింది. ఇదిలా ఉండగా నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యన్ ఈ సరికే దాటేసిందని గతవారం ఓ ప్రకటన ఇచ్చేశారు. దీనిపై ఆర్థిక నిపుణులలో ఏకాభిప్రాయం లేదన్నది వేరే సంగతి. మోదీ అనుకూల జాతీయ మీడియాకు ఈ శషభిషలు ఏమీ ఉండవు కదా! దేశం ఓ గొప్ప ఆర్థిక మైలురాయి దాటేసిందని, ఏకంగా జపాన్‌నే 'ఓడించిందని' టాంటాం వేస్తున్నది. మోదీ 'విజన్-47' అప్పుడే ప్రభావం చూపుతున్నదని చర్చలతో, విశ్లేషణలతో ఆకాశానికెత్తుతున్నది. ఇదంతా పదకొండేండ్ల బీజేపీ పాలన వల్లే సాధ్యమైందంటూ ఊదరగొడుతున్నది. నాలుగో సంఖ్య చెప్తున్నది ఎంత? దాస్తున్నది ఎంత? సగటు భారతీయునికి దీనివల్ల దక్కేదేమిటి? 'మాది ఇంత గొప్ప ఆర్థిక వ్యవస్థ' అని జబ్బలు చరుచుకోవడం వరకు సరే. తలసరి ఆదాయం, మానవాభివృద్ధి సూచీ వంటి అంశాల్లోకి తొంగిచూస్తే కనిపించే వాస్తవాలు వేరేగా ఉన్నాయి. మన తలసరి జీడీపీ 2,500 డాలర్ల కంటే తక్కువగానే ఉన్నది. అగ్రస్థాయి ఆర్థిక వ్యవస్థల్లో ఇదే కనిష్ఠం కావడం గమనార్హం. అదే శిశు మరణాల రేటులో మాత్రం (24.5 శాతం) ఐదు అగ్రస్థాయి దేశాల్లో శిఖరాగ్రంలో ఉన్నాం. ఈ మధ్యకాలంలో మోదీనామిక్స్ అనే పదబంధాన్ని కొందరు ఉపయోగిస్తున్నారు. మోదీ హయాంలో అమలైన ఆర్థిక విధానాల సారాంశంగా వారు దీన్ని ఎంచుకొని ఉండవచ్చు. ఇంతకూ ఆ విధానాల రూపురేఖలు ఏమిటనేది పరిశీలిస్తే నిరాశాజనకమైన దృశ్యమే ఆవిష్కృతమవుతుంది. ప్రపంచ కుబేరుల సంఖ్యలో అమెరికా, చైనా తర్వాత భారత్ మూడవ స్థానాన్ని ఆక్రమిస్తున్నది. మరి అంతరాల మాటేమిటి? కుబేరుల సంఖ్యను బట్టి దేశ ప్రజల స్థితిగతులను అంచనా వేయలేం. జీడీపీ తలసరిలో మన ర్యాంకు 144. కొనుగోలు శక్తి అంతరాల్లో 127. మనం ఓడించామని ప్రచారం చేస్తున్న జపాన్‌లో తలసరి జీడీపీని మనం ఇప్పట్లో అందుకునే అవకాశమే లేదు. ప్రపంచ దేశాలతో పోలిస్తే మన సంపద భారీగా కనిపించవచ్చు. కానీ, తలాపిడికెడు అంటే మాత్రం ఎక్కడా నిలవలేం. సంపన్నులు మరింత సంపన్నులవుతుంటే, పేదలు మరింత పేదలవుతున్నారు. భారతదేశంలో దుర్భర పేదరికం దశాబ్ద కాలంలో 27.1 శాతం నుంచి 5.3 శాతానికి తగ్గిందని తాజాగా ప్రపంచ బ్యాంకు ప్రకటించడాన్ని కూడా కేంద్రప్రభుత్వం గొప్పగా చెప్పుకొంటున్నది. కానీ, రోజుకు 3 డాలర్ల కనీస ఆదాయం ఆధారంగా ఈ అంచనా వేస్తారనే సంగతి దాచేస్తున్నారు. డాలర్ రూ.80కి అటిటుగా అనుకున్నా రోజుకు 250 రూపాయలతో గౌరవప్రదమైన జీవితం సాధ్యమేనా అనేది ప్రశ్న. శిఖరాగ్రంలో ఉన్న ఒక శాతం సంపన్నుల దగ్గర 40 శాతానికిపైగా దేశ సంపద మూలుగుతున్నది. 10 శాతం దగ్గర అయితే 77 శాతం సంపద ఉన్నది. అట్టడుగుస్థాయిలోని 50 శాతం జనాభా దగ్గర 11 శాతం సంపద మాత్రమే ఉన్నది. సంపద పంపిణీలో దారుణమైన వ్యత్యాసాలు ఇంకా కొనసాగుతుండటం సంబురాలు చేసుకునే విషయమైతే కాదు.

## తణుకు బాలుర ఉన్నత పాఠశాలలో ఆటోమోటివ్ లాబొరేటరీ ప్రారంభం.....




తణుకు : తణుకు బాలుర ఉన్నత పాఠశాలలో ఆటో మోటివ్ లాబొరేటరీ ప్రారంభం. పీఎం శ్రీ పథకంలో భాగంగా ఆటోమేటివ్ ల్యాబ్ మంజూరి అయినట్లు ప్రధానోపాధ్యాయిని కి. పద్మావతి తెలిపిరి. ఈరోజు వొకేషనల్ నారాయణమూర్తి ఇతర సిబ్బంది ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీమతి కే పద్మావతి గారు లేబరేటరీని ఓపెన్ చేసి మాట్లాడిరి. ఇందులో వృత్తి విద్యా సంబంధమైనటువంటి ఎలక్ట్రానిక్ అదే విధంగా ఎలక్ట్రికల్ వర్క్ ల్యాబ్ మెటీరియల్ ప్రదర్శించబడింది. విద్యార్థులకు ఎంతో ఉపయోగమైన కోర్సులు నేర్చుకోవడానికి అనుకూలం అని తెలిపిరి. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ సోమేశ్వరరావు ఒకేషనల్ ట్రైనర్స్ దిసేంద్ర, నారాయణమూర్తి ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సరఫరా చేసే డైట్ టెండర్ల దరఖాస్తులను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



భీమవరం: శనివారం కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లాలోని అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్ లో రోగులకు ఆహారం సరఫరా చేసేందుకు వేసిన టెండర్ల దరఖాస్తుల సీల్ డబ్బాను ఓపెన్ చేసి దరఖాస్తుదారుల సమక్షంలోనే క్షుణ్ణంగా పరిశీలించారు. ఫెసిలిటీ వైజై టెండర్ దారులుతో మాట్లాడివారితో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టీ.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని తణుకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, భీమవరం, పాలకొల్లు నరసాపురం ఏరియా హాస్పిటల్స్, ఆకివీడు, ఆచంట, పెనుగొండ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ లోని రోగులకు ప్రతి దినం ఆహారాన్ని సరఫరా చేసేందుకు మే 25న నోటిఫికేషన్ జారీ చేసి టెండర్లు ఆహ్వానించడం జరిగిందన్నారు. జూన్ 1వ తేదీ నుండి 13వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. వీటికి సంబంధించి మొత్తం 11 దరఖాస్తులు అందాయని తెలిపారు. అందిన దరఖాస్తులను టెండర్లు సమక్షంలో ఓపెన్ చేసి పరిశీలించడం జరిగిందని అన్నారు. దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ అందరూ టెండర్లుకు షెడ్యూల్లో ఉన్న టర్మ్స్ కండిషన్స్ గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ పి.సూర్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ భారతి, టెండర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పర్యాటకాన్ని విస్తృత పరిచేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పర్యాటక శాఖ అధికారిని ఆదేశించారు.



మొగల్తూరు : శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పీఎం లంక పర్యటన అనంతరం పేరుపాలెం బీచ్ ప్రాంతంలోని పాత టాయిలెట్స్ ప్రాంతాన్ని, ఏపీటీడీసీ రిసార్ట్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో పర్యాటకాన్ని ఆకర్షించేలా సముద్ర ప్రాంతం ఉందని, బీచ్ ప్రాంతాల్లో పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పేరుపాలెం బీచ్ లో టాయిలెట్స్, డ్రెస్ చేంజింగ్ రూమ్, కాపిటేరియా రెండు బ్లాక్లుగా నిర్మాణాలు చేపట్టినందుకు రూ.25 లక్షల పర్యాటకశాఖ నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. బీచ్ కి వచ్చే పర్యాటకులు, కార్తీక మాసంలో వచ్చే భక్తుల అవసరాలకు అనుగుణంగా వీటిని తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. అనంతరం ఏపీటీడీసి రిసార్ట్స్ ను ఆకస్మికంగా సందర్శించి నిర్వహకులు ఏ విధంగా నిర్వహిస్తున్నారు, ఆక్యుఫెన్సీ ఎలా ఉంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిసార్ట్స్ అంతా ఒకసారి పరిశీలించి, బస చేసే గదుల వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. పర్యాటకులకు పరిశుభ్రమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. త్వరలో వాటర్ స్పోర్ట్స్ సంబంధించి టెండర్స్ పిలవడానికి నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంలో జిల్లా టూరిజం అధికారి ఎ. వెంకట అప్పారావు, మొగల్తూర్ తహసిల్దార్, తదితరులు ఉన్నారు.



## కంతేరులో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం........




ఇరగవరం : గతంలో ఎన్నడూ లేనంతగా సంక్షేమం అభివృద్ధిలో ప్రభుత్వం ముందుకు వెళుతుందని తణుకు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు శుక్రవారం తణుకు నియోజకవర్గ లోని ఇరగవరం మండలం మండలం కంతేరు గ్రామలలో 'సుపరిపాలనలో తొలిఅడుగు – ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో తణుకు నియోజకవర్గ శాసనసభ్యులు అరిమిల్లి రాధాకృష్ణ గారు పాల్గొనడం జరిగింది. ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబానికి చేకూరిన లబ్ధిని వివరించడం జరిగింది జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు మంతెన రామరాజును, ఎమ్మెల్యే రాధాకృష్ణను గ్రామ సర్పంచ్ గుడిమెట్ల ఆదిలక్ష్మి, గుడిమెట్ల సత్యనారాయణ రెడ్డి పూలమాలలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు మరియు బూత్ ఇంచార్జ్, ఆయా గ్రామాల్లోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ దత్తత గ్రామం పి.ఎం లంక అభివృద్ధికి గ్రామస్తుల సహకారం ఎంతైనా అవసరమైన జిల్లా కలెక్టర్ చదరవాడ నాగరాణి అన్నారు.

నర్సాపురం : నరసాపురం మండలంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి దత్తతు గ్రామమైన పెద్దమైన వాని లంక గ్రామంలో డెలాయిట్ కంపెనీ సిఎస్ఆర్ ఫండ్స్ తో చేపట్టిన అభివృద్ధి పనులను నరసాపురం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి వ్యక్తిగత కార్యదర్శి అనిరుధ్ ఎస్ పులిపాక సంయుక్తంగా శనివారం పరిశీలించారు. తొలుత పిఎం లంక డిజిటల్ భవన్ కు చేరుకుని అక్కడ నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులను స్వయంగా పరిశీలించి విద్యార్థులు ఏఏ ప్రాంతాల నుండి వచ్చి శిక్షణ పొందుతున్నారు, తదితర వివరాలను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి వ్యక్తిగత కార్యదర్శి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో పీఎం ఇంటర్న్షిప్ పథకం మీకు తెలుసా అని విద్యార్థులను ప్రశ్నించారు. ఈ పథకం ద్వారా యువత నైపుణ్య అభివృద్ధి శిక్షణకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే శిక్షణతో పాటు స్టైఫండ్ ఇవ్వడం జరుగుతుందని, పేరుగాంచిన కంపెనీలో శిక్షణ అనంతరం ఉద్యోగాలకు ఎంపిక చేయడం కూడా జరుగుతుందని వివరించారు. అక్కడి గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ అమ్మగా పిలుచుకునే నిర్మలమ్మ ఇప్పటికే మా గ్రామానికి ఎంతో చేశారని, వారికి మేమంతా ఎంతో రుణపడి ఉన్నామన్నారు. మా గ్రామంలో 100 గృహాలకు పీఎం సూర్య ఘర్ కింద సోలార్ ప్యానల్స్ మంజూరు చేయడం జరిగిందని, అలాగే గ్రామం మొత్తం అన్ని గృహాలకు సోలార్ ప్యానల్స్ ఉచితంగా అందించాలని, ఇల్లు లేని వారికి గృహ నిర్మాణాలు చేయించాలని ఈ విషయాలను నిర్మలమ్మ దృష్టికి తీసుకెళ్లాలని వ్యక్తిగత కార్యదర్శిని




గ్రామస్తులు కోరడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మా జిల్లాలో పీఎం లంక గ్రామాన్ని కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ దత్తత తీసుకొని అభివృద్ధి చేయడం మేమంతా వారికి రుణపడి ఉన్నామన్నారు. పీఎం లంక గ్రామం సముద్రపు కోతకు గురై ముంపుకు గురికావడంతో కనుమరుగయ్యే పరిస్థితి ఉందని గ్రామస్థుల ద్వారా తెలుసుకున్న కేంద్ర మంత్రి ప్రస్తుతం రూ.13.75 కోట్ల రూపాయల వ్యయంతో డిలైట్ కంపెనీ చేపట్టిన సముద్రపు కోత నిరోధక అడ్డుకట్ట అక్టోబర్ నాటికి నిర్మాణం పూర్తి చేయాలన్న లక్ష్యంతో పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. గ్రామాభివృద్ధికి చేసే ప్రతి పనికి గ్రామస్తుల సహకారం చాలా అవసరమని, ఇది మీ గ్రామం కోసం, మీ శ్రేయస్సు కోసం చేస్తున్న పని అనే విషయాన్ని గుర్తుంచు కోవాలన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి వ్యక్తిగత కార్యదర్శి అనిరుధ్ ఎస్ పులిపాక మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ గ్రామాభివృద్ధికి చేపట్టిన పనుల పర్యవేక్షణకు నేడు ఢిల్లీ నుండి రావడం జరిగిందని, మీరు సమావేశంలో కోరిన అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. అనంతరం "జియో టెక్స్టైల్ ట్యూబ్ సీవాల్"" (సముద్రపు రక్షణ గోడ) నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంబంధించిన డిలైట్ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి ఎన్ని కిలోమీటర్ల మేర నిర్మాణం చేపట్టారు, నిర్మాణం ఎన్ని దశల్లో ఏ విధంగా జరుగుతుంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రక్షణ గోడ నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంలో కేంద్రమంత్రి వ్యక్తిగత సహాయకులు విష్ణు సింగ్, నరసాపురం ఆర్డీవో దాసిరాజు, జల వనరుల శాఖ ఎస్.ఇ నాగార్జున, ఈఈ సత్యనారాయణ, ఏఈఈ రమణ, జి ఎస్ డబ్ల్యూ అధికారి వై.దోసి రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్.ఇ రఘునాథ్ బాబు, డిలైట్ కంపెనీ సీనియర్ కన్సల్టెంట్ అభయ్ వర్మ, పెదమైన వానిలంక సర్పంచ్ కె.కనకదుర్గ, తహసిల్దార్, తదితరులు

## ఈ నెల 10న పండుగ వాతావరణంలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్......

భీమవరం : ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలు, జూనియర్ కాలేజీల్లో కార్యక్రమాలు లిడ్రాప్ ఔట్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దండి తల్లికి వందనం ద్వారా తల్లులకు ఆర్థిక సహాయం. మాతృమూర్తి గౌరవం పెంపొందించే దిశగా తల్లుల పాదాలు కడిగి పాదాభివందనం చేయించడం. తల్లీ, తండ్రీ తో పాటు ప్రజా ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు హాజరు కావాలి ఏక్ పెడ్ మా కె నామ్ కార్యక్రమంలో భాగంగా తల్లి పేరుతో మొక్క నాటడం ఈ ఏడాది ప్రత్యేకం . జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి..... ఈ నెల 10న జిల్లాలో పండుగ వాతావరణంలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు గత ఏడాది కేవలం ప్రభుత్వ పాఠశాలలలోనే పేరెంట్స్ టీచర్స్ మీట్ నిర్వహించడం జరిగిందని, ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో కూడా పిటిఎమ్ సమావేశాలు నిర్వహించడానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇది ఒక పండుగ వాతావరణంలో, సమగ్ర విద్యా అభివృద్ధికి దోహదపడే విధంగా నిర్వహించనున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 1,931 ప్రభుత్వ ప్రైవేటుపాఠశాల నుండి విద్యార్థులు వారి తల్లి దండ్రులతో కలసి హాజరు కానున్నారని తెలిపారు. అలాగే ఈ ఏడాది ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో కూడా జిల్లాలో నున్న 102 జూనియర్ కళాశాలల నుండి విద్యార్థులు వారి తల్లి, తండ్రి తో సహా హాజరు కానున్నట్లు తెలిపారు. పిల్లలే ఆహ్వానాలను తల్లి



దండ్రులకు అందిస్తారని, ఆహ్వానంతో పాటు ఒక ఫార్మాట్ ను కూడా ఇస్తారని, తల్లి తండ్రులు ఆ ఫార్మాట్ పై వారి అభిప్రాయాన్ని రాసి ఇస్తారని పేర్కొన్నారు. పండగలా నిర్వహించే ఈ కార్యక్రమాలలో పాఠశాల అభివృద్ధికి కావలసిన మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల చదువు, భవిష్యత్తు, ఆరోగ్యం తదితర అంశాల పై చర్చ జరుగుతుందని, టీచర్, స్టూడెంట్, పేరెంట్స్ తో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థి గత ఏడాది సాధించిన ప్రతిభను, ఈ ఏడాది సాధించవలసిన దాని గురించి చర్చ జరుగుతుందన్నారు. ఈ సమావేశం లోపలే విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు జరిపి వారి ఆరోగ్య స్థితిపై 10న వారికీ అందించే హెూలిస్టిక్ కార్డ్స్ నందు రిమార్క్స్ కాలం లో రిపోర్ట్ చేసి ఇస్తారని తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రజా ప్రతినిధులను ఈ కార్యక్రమాలకు ఆహ్వానించడం జరుగుతుందని, అలాగే పూర్వ విద్యార్థులను, అక్కడే చదివి ఉన్నత స్థానాల్లో నిలిచిన గొప్ప వ్యక్తులను కూడా ఆహ్వానించి సన్మానించడం జరుగుతుందన్నారు. పిల్లలలోని సృజనాత్మకతను వెలికి తీసే పలు పోటీలను నిర్వహించడం జరుగుతుందని, అలాగే తల్లి దండ్రులకు కూడా రంగోలి, టగ్ అఫ్ వార్ , సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులను కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. తల్లి పేరుతో ఒక మొక్క నాటడం ఈ ఏడాది థీమ్ గా తీసుకోవడం జరిగిందని, పాఠశాల ఆవరణ లో కానీ, లేదా వారి ఇంటి వద్దగానీ మొక్క నాట వచ్చునని తెలిపారు. అందుకోసం లీప్ (%ాజూూ%) యాప్ లో లాగిన్ అయి వారి పేరును నమోదు చేసుకోవాలని, పెరుగుతున్న మొక్కను ప్రతి ఏడాది ఫోటో తీసి యాప్ లో అప్లోడ్ చేయవలసి ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమాల పర్యవేక్షణకు

## మెగా పేరెంట్స్ ఆత్మీయ సమావేశాలు విజయవంతంగా జరిగేందుకు ఏర్పాట్లు చేయాలి

### ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటే కార్యక్రమం చేపట్టాలి

### విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు ఆత్మీయ సమావేశమునకు ఆహ్వానించాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి



భీమవరం : జూలై 10వ తేదీన జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలు, జూనియర్ కాలేజీలో నిర్వహించే మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశంకు సంబంధించి శనివారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు టి.రాహుల్ కుమార్ రెడ్డి రెవిన్యూ, విద్యాశాఖ, అటవీశాఖ, డ్వామా, డిఎం సివిల్ సప్లయ్, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, పాఠశాలలు, జూనియర్ కళాశాలలో ఆత్మీయ సమావేశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశాలు ఒక పండుగ వాతావరణం లో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశాలు ప్రతి ఒక్కరిలోనూ ఎప్పటికీ గుర్తు ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశాలకు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులు అధికారులు ఉపాధ్యాయులు, పూర్వపు విద్యార్థులను ఆహ్వానించాలన్నారు. విద్యార్థులకు హెూలీ స్టిక్ ప్రోగ్రాం కార్డులను అందించి విద్యార్థుల చదువులకు సంబంధించి తల్లిదండ్రులకు వివరించాలని అన్నారు. పాఠశాలలకు హాజరయ్యే విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు కూడా భోజన ఏర్పాట్లను చేయాలన్నారు. జిల్లాలో ఉన్న 1423 ప్రభుత్వ స్కూళ్లు, 508 ప్రైవేట్ స్కూళ్లు సంబంధించిన ప్రతి విద్యార్థికి ఒక మొక్కను నాటే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వీటికి సంబంధించిన మొక్కలను ఏర్పాటు చేసి జిల్లాలో ప్రతి మండలానికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఫారెస్ట్ అధికారిని ఆదేశించారు. జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు ఆత్మీయ సమావేశాల్లో పాల్గొనాలన్నారు. ఈ ఆత్మీయ సమావేశాలకు విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరయ్యేలా గ్రామ, వార్డు సచివాలయం సిబ్బంది అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమం వివరాలు కొరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ నెంబరు 8816299181 ఫోన్ చేసి సంప్రదించాలని అన్నారు. ఈ మెగా పేరెంట్స్, టీచర్స్ కార్యక్రమంనకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ ఏడి ఎన్.సత్యనారాయణ, జిల్లా ఫారెస్ట్ అధికారి డి.ఆశా కిరణ్, డ్వామా పి డి డా. కె సి హెచ్ అప్పారావు, డిఎం సివిల్ సప్లయ్ ఇన్చార్జ్ అధికారి ఎం.డి ఇబ్రహీం, ఏపీఓ ఎస్.మధు, జిల్లా కలెక్టరేట్ డిటి ఎం.సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

## కత్తోపాడు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం......



ఇరగవరం : 4రోజు తణుకు నియోజకవర్గ లో ఇరగవరం మండలం కత్తవపాడు గ్రామంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు – ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో తణుకు నియోజకవర్గ శాసనసభ్యులు అరిమిల్లి రాధాకృష్ణ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏపీఐఐసీ చైర్మన్, పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంతెన రామరాజు పాల్గొన్నారు. నియోజకవర్గ కూటమి నాయకులు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు మరియు బూత్ ఇంచార్జ్ పాల్గొన్నారు



## కోణాల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం.......



తణుకు :4రోజు తణుకు నియోజకవర్గ లో తణుకు మండలం కొనాల గ్రామంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు – ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో తణుకు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ అరిమిల్లి రాధాకృష్ణ గారు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు మరియు బూత్ ఇంచార్జ్ పాల్గొన్నారు..

## ముద్దాపురంలో సుపరిపరుణంలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం........



తణుకు :4రోజు తణుకు నియోజకవర్గ లో తణుకు మండలం ముద్దాపురం గ్రామంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు – ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో తణుకు నియోజకవర్గ శాసనసభ్యులు అరిమిల్లి రాధాకృష్ణ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు మరియు బూత్ ఇంచార్జ్ పాల్గొన్నారు

## డిప్లొమోను ఇంటర్‌తో సమానంగా పరిగణించాలి: హైకోర్టు

హైదరాబాద్,): స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (పాలిటెక్నిక్) డిప్లొమో కోర్సు ఇంటర్మీడియట్‌తో సమానమేనని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ డిప్లొమో పూర్తి చేసిన అభ్యర్థులను ఇంటర్ అర్హతగా నిర్ణయించిన కోర్సుల్లో ప్రవేశాలకు అనుమతించాలని ఆదేశించింది. ఇంటర్ అర్హతగా ఉన్న ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ డిప్లొమో కోర్సు (డీఈఈసెట్-2025) చేసేందుకు అనుమతించడం లేదంటూ మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌కు చెందిన హరీశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 2001లో జారీచేసిన జీవో 112 ప్రకారం పాలిటెక్నిక్ డిప్లొమోను ఇంటర్‌కు సమానంగా గుర్తించాల్సి ఉంటుందని తెలిపారు. ఏకీభవించిన హైకోర్టు ఆయనను కౌన్సెలింగ్‌కు అనుమతించి, అడ్మిషన్ ఇవ్వాలని ఆదేశించింది. ప్రైవేటు పట్టా భూముల్లో ప్రధాన, పిల్ల కాలువలు నిర్మించాల్సి వస్తే 2013 భూసేకరణ చట్టం నిర్దేశిస్తున్న నిబంధనలను అనుసరించాలని హైకోర్టు స్పష్టం చేసింది. భూసేకరణ చేపట్టి, రైతులకు పరిహారం ఇచ్చిన తర్వాతే పనులు

# 'నామినీలు తప్పనిసరి'




బ్యాంక్ ఖాతాలతోపాటు డిపాజిట్ ఖాతాలు, లాకర్లు ఇక నుంచి కచ్చితంగా నామినీలు తప్పనిసరి చేయాలని బ్యాంకులకు రిజర్వు బ్యాంక్ తాజాగా ఆదేశించింది. దేశవ్యాప్తంగా అత్యధిక స్థాయిలో బ్యాంక్ ఖాతాలకు నామినీలు లేరని, వెంటనే పాత, కొత్త ఖాతాలకు కచ్చితంగా నామినీ ఉండాల్సిందేనని శుక్రవారం ఆదేశించింది. డిపాజిటర్ మరణించిన వారి కుటుంబీలకు ఆయా డిపాజిట్లను సమర్పించడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఈ సమస్య రాకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో చాలా డిపాజిట్ ఖాతాలకు నామినీలు లేరని సెంట్రల్ బ్యాంక్ గుర్తించింది. మరోవైపు, బ్యాంక్ ఖాతాకు సంబంధించి లావాదేవీలకోసం '1600ఎక్స్ఎక్స్' ఫోన్ నంబర్‌ను వినియోగించుకోవాలని బ్యాంకులకు సెంట్రల్ బ్యాంక్ సూచించింది. ఆర్థిక మోసాలను నియంత్రించడానికి ఈ సరికొత్త నంబర్‌ను ప్రవేశపెట్టింది ఆర్బీఐ. అలాగే ప్రమోషనల్ కోసం బ్యాంకులు, ఇతర రెగ్యులేటెడ్ సంస్థలు 140ఎక్స్ఎక్స్ నంబర్‌ను వినియోగించుకోవాలని సూచించింది.

# ఈవీ రేసులో సుజుకి ఎక్స్‌పోలో ఈ-యాక్సెస్ ఇవీ స్పెషిఫికేషన్స్






ప్రముఖ టూ వీలర్స్ తయారీ సంస్థ సుజుకి మోటార్ సైకిల్ ఇండియా ఎలక్ట్రిక్ వెహికల్స్ రేసులోకి ఎంటరైంది. తాజాగా ఈ-యాక్సెస్ స్కూటర్ ఆవిష్కరించింది. దాంతోపాటు భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో-2025లో తొలి రోజు న్యూ యాక్సెస్ 125 స్కూటర్, గిక్సర్ ఎస్ఎఫ్ 250 ఫ్లెక్స్ ఫ్యుయల్ మోటారు సైకిల్ ఆవిష్కరించింది. 3.07కిలోవాట్ల ఎల్ఐపీ బ్యాటరీతో వస్తున్న ఈ-యాక్సెస్ స్కూటర్ సింగిల్ చార్జింగ్‌తో 95 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. గరిష్టంగా గంటలకు 71 కి.మీ దూరం వెళుతుంది. పోర్టబుల్ చార్జర్ సాయంతో 6.42 గంటల్లో, ఫాస్ట్ చార్జర్‌తో 2.12 గంటల్లో చార్జింగ్ అవుతుంది. రెండు రైడింగ్ మోడ్స్, మూడు కలర్ ఆప్షన్లలో లభిస్తుందీ స్కూటర్. దీని ధర రూ.1.20 లక్షల నుంచి రూ.1.40 లక్షల మధ్య ఉంటుందని భావిస్తున్నారు. ఎకో, రైడ్ ఏ, రైడ్ బీ మోడ్స్‌లో లభిస్తుందీ స్కూటర్. సైడ్ స్టాండ్ ఇంటర్ లాక్ సిస్టమ్ టిప్ ఓవర్ డిటెక్షన్, కీ ఫ్యాబ్ బేస్డ్ రిమోట్ వెహికల్ లాకింగ్ / అన్ లాకింగ్, మల్టీ ఫంక్షన్ స్టార్టర్ స్విచ్, కలర్ టీఎఫ్‌టీ ఎల్‌సీడీ స్క్రీన్, సుజుకి రైడ్ కనెక్ట్ ఈ-యాప్ ద్వారా స్మార్ట్ ఫోన్ కనెక్టివిటీ ఉంటుంది. త్రీ డ్యుయల్ టోన్ కలర్ ఆప్షన్లు %-% మెటాలిక్ మ్యాట్ బ్లాక్ నం.2/ మెటాలిక్ మ్యాట్ బోర్డియక్స్ రెడ్, పెరల్ గ్రేస్ వైట్ లేదా మెటాలిక్ మ్యాట్ ఫిబ్రోయిన్ గ్రే, పెరల్ జేడ్ గ్రీన్ లేదా మెటాలిక్ మ్యాట్ ఫిబ్రోయిన్ గ్రే కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. మార్కెట్లో ఆవిష్కరించిన తర్వాత దీని ధరను ప్రకటిస్తామని సుజుకి మోటార్ ఇండియా తెలిపింది.

# విప్రోలో 12 వేల ఉద్యోగాలు




దేశంలో నాలుగో అతిపెద్ద ఐటీ సేవల సంస్థ విప్రో భారీ స్థాయిలో ఫ్రెషర్లను నియమించుకోవడానికి సిద్ధమైంది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో 10-12 వేల మంది ఫ్రెషర్లను రిక్రూట్ చేసుకోనున్నట్లు ప్రకటించింది. గడిచిన రెండు త్రైమాసికాలుగా భారీ స్థాయిలో ఉద్యోగులను నియమించుకున్న సంస్థ..మూడో త్రైమాసికంలో 1,157 మంది సిబ్బంది తగ్గారు. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 2,32,732కి పరిమితమైనట్లు ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ప్రతి త్రైమాసికంలో 2,500-3,000 మంది ఫ్రెషర్లు ఆన్‌బోర్డ్‌లో ఉంటున్నారని కంపెనీ మానవ వనరుల ప్రతినిధి సౌరభ్ గోవిల్ తెలిపారు. మరోవైపు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ త్రైమాసికానికిగాను సంస్థ రూ.3,354 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన లాభంతో పోలిస్తే 24.4 శాతం ఎగబాకింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం స్వల్పంగా పెరిగి రూ.22,319 కోట్లకు చేరుకున్నట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది.

# స్పోర్టీ లుక్‌తో కియా ఈవీ6.. బుకింగ్స్ షురూ..ధరెంతంటే..?!

ప్రముఖ కార్ల తయారీ సంస్థ కియా ఇండియా శుక్రవారం భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 లో కియా తన న్యూ ఈవీ6 కారును ఆవిష్కరించింది. న్యూ ఈవీ6 కార్ల కోసం బుకింగ్స్ కూడా ప్రారంభం అయ్యాయి. ఈ కారు ధర రూ.60.97 లక్షల నుంచి రూ.65.95 లక్షల (ఎక్స్ షోరూమ్) మధ్య ఉంటుందని తెలుస్తోంది. తొలిసారి 2022లో ఈవీ6 (%జు౦%6) కారును కియా ఆవిష్కరించింది. తాజాగా రీ ఫ్రెష్ వర్షన్ పలు మార్పులతో తీసుకొస్తున్నది. గతేడాది మే నెలలో అప్‌డేటెడ్ వర్షన్ కారు దక్షిణ కొరియాలో ఆవిష్కరించింది. న్యూ బ్యాటరీ ఆప్షన్‌తోపాటు ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్, ఫీచర్లు జత చేశారు. దేశీయంగా కంప్లీట్‌లీ బిల్ట్ యూనిట్ (సీబీయూ)గా లభిస్తుంది. అప్‌డేటెడ్ కియాఈవీ6 కారు అడాస్ 2.0, 27 అడ్వాన్స్ సేఫ్టీ, డ్రైవర్ అసిస్టెన్స్ ఫీచర్లతో వస్తోంది. సిటీలో ప్రయాణానికి వీలుగా ఫ్రంట్ కొల్లిషన్ అవాయిడెన్స్ అసిస్ట్ (ఎఫ్‌సీఏ), పెడెస్ట్రియన్, సైకిలిస్ట్, జంక్షన్ టర్నింగ్ సినారియోస్, న్యూ లేన్ చేంజ్ అసిస్ట్, ఏవాసింగ్ స్టీరింగ్ అసిస్ట్ వంటి ఫీచర్లు ఉంటాయి. ఈవీ కొల్లిషన్ సేఫ్టీ, స్ట్రక్చరల్ రిజిడిటీ, ప్రయాణికుల రక్షణను మెరుగు పరుస్తాయి. స్పోర్టియర్ డిజైన్‌తో ఈవీ6 వస్తోంది. స్టార్ మ్యాప్ లైటింగ్ విత్ కనెక్టెడ్ డీఆర్ఎల్స్, జీటీ-లైన్ ఫ్రంట్ బంపర్, గ్లోసీ 19-అంగుళాల వీల్స్, స్టార్ మ్యాప్ ఎల్ఈడీ రేర్ ల్యాంప్స్ ఉంటాయి. డబుల్ డీ-కట్ స్టీరింగ్ వీల్‌తోపాటు ప్రీమియం క్యాబిన్ ఉంటుంది. అప్‌డేటెడ్ కియాఈవీ6 కారు రీ డిజైన్డ్ ఫ్రంట్ గ్రిల్లె, రీఫ్రెష్డ్ లుక్ బంపర్ ఫీచర్లు, న్యూలీ 20-అంగుళాల స్టైల్డ్ బ్యాక్ అండ్ 19- సిల్వర్ అల్లాయ్ వీల్స్‌తో వస్తోంది. రేర్‌లో స్లీక్ ఫుల్ విడ్త్ ఎల్ఈడీ లైట్ బార్ ఉంటాయి. 84కిలోవాట్ల బ్యాటరీ వస్తున్న కియా ఈవీ6 కారు సింగిల్ చార్జింగ్‌తో 650 కి.మీ పై చిలుకు దూరం ప్రయాణిస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 325 పీఎస్ పవర్, 605 ఎన్ఎం టార్క్




వెలువరిస్తుంది. ఆల్ట్రా ఫాస్ట్ చార్జింగ్‌కు మద్దతుగా ఉంటుందీ కారు. 350కిలోవాట్ల డీసీ చార్జర్ సాయంతో కేవలం 18 నిమిషాల్లో 10-80శాతం చార్జింగ్ అవుతుంది.

### కియా ఈవీ9 ప్రదర్శన

కియా ఇండియా తన ఫ్లాగ్ షిప్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ కారు ఈవీ9 (%జు౦%9) ని కూడా ప్రదర్శించింది. 99.8 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్, ఆల్ట్రా ఫాస్ట్ చార్జింగ్ సామర్థ్యం, సింగిల్ చార్జింగ్‌తో 561 కి.మీ దూరం ప్రయాణించగల సామర్థ్యం ఉంటుంది. కియా కనెక్ట్ 2.0, ఓవర్ ది ఎయిర్ (ఓటీఏ) అప్డేట్స్, ఫ్యూచరిస్టిక్ డిజిటల్ డిజైన్, 27 అడాస్ ఫీచర్లు, 10- ఎయిర్ బ్యాగ్ సిస్టమ్ ఉంటాయి. వీటితోపాటు కియా సిరోస్, కియా ఇండియా ఈ %-% విజన్ కాన్సెప్ట్ ప్రదర్శించింది.

# మార్కెట్లోకి హీరో ఎక్స్‌పల్స్ 210.. రూ.1.75లక్షలు..!

ప్రముఖ టూ వీలర్స్ తయారీ సంస్థ హీరో మోటో కార్ప్ భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో-2025లో శు



క్రవారం తన హీరో ఎక్స్‌పల్స్ 210 మోటార్ సైకిల్‌ని ఆవిష్కరించింది. దీని ధర రూ.1,75,800 పలుకుతుంది. ఎక్స్‌పల్స్200 మోటార్ బైక్ స్థానే ఎక్స్‌పల్స్ 210 మోటారు సైకిల్‌ను ఆవిష్కరిస్తున్నారని భావిస్తున్నారు. తొలిసారి గతేడాది ఈఐసీఎంఏ-2024లో ఈ మోటార్ సైకిల్ ఆవిష్కరించారు. హీరో ఎక్స్‌పల్స్ 210 మోటార్ సైకిల్ న్యూ210సీసీ, లిక్విడ్ కూల్డ్ సింగిల్ సిలిండర్ ఇంజిన్ కలిగి ఉంటుంది. ఇది గరిష్టంగా 24.6బీహెచ్‌పీ విద్యుత్, 20.7ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 6-స్పీడ్ గేర్‌బాక్స్‌తో వస్తోంది. జాతీయ రహదారులు, నగరాల్లో ఈ మోటారు సైకిల్ బాగా పని చేస్తుంది. ప్రస్తుత జనరేషన్ మోటార్ సైకిల్‌కంటే స్మూత్‌నెస్, ఫిట్‌నెస్‌తో ఉంటుంది. హీరో ఎక్స్‌పల్స్ 210 మోటార్ సైకిల్ సర్క్యులర్ ఎల్ఈడీ యూనిట్, ఎల్ఈడీ టర్న్ ఇండికేటర్లు, న్యూ ట్రాన్స్‌పరెంట్ విజర్, డ్యుయల్ స్పోర్ట్ డిజైన్, బీక్ లైక్ ఫ్రంట్ గార్డ్, ఫ్లాట్ సీట్, నకిల్ గార్డ్స్ వంటి ఫీచర్లు ఉంటాయి. టర్న్ బై టర్న్ నేవిగేషన్, కాల్ అలర్ట్స్ నోటిఫికేషన్ల కోసం స్మార్ట్ ఫోన్ కనెక్టివిటీతోపాటు 4.2 అంగుళాల టీఎఫ్‌టీ కన్సోల్, ఎల్ఈడీ ఇల్యూమినేషన్ ఉంటాయి. హీరో ఎక్స్‌పల్స్ 210 మోటార్ సైకిల్ లాంగ్ ట్రావెల్ ఫ్రంట్ ఫోర్క్స్, మనోసాక్ ఉంటాయి. ఫ్రంట్‌లో 210ఎంఎం సస్పెన్షన్ ట్రావెల్ ఫోర్క్, రేర్‌లో 205 ఎంఎం బ్రేక్ ఉంటాయి. ఫ్రంట్ అండ్ రేర్‌లో డిస్క్ బ్రేక్ డ్యూటీస్ ఉంటాయి. ఆఫర్ మీద స్విచ్ఛబుల్ డ్యుయల్ చానెల్ యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్, 220ఎంఎం అండ్ అడ్జస్టబుల్ హ్యాండిల్ బార్ ఉంటుంది.

# జ్యువెల్లర్ల్లా వ్యాపారుల నుంచి డిమాండ్ ఆల్‌టైం గరిష్టానికి బంగారం ధరలు



దేశీయ బులియన్ మార్కెట్లో స్థానికుల నుంచి కొనుగోళ్ల మద్దతు లభించడంతో వరుసగా మూడో రోజు బంగారం ధరలు పెరిగాయి. దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం 99.9శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.700 వృద్ధి చెంది రికార్డు గరిష్ట స్థాయికి చేరువైంది. శుక్రవారం తులం బంగారం ధర రూ.82,000 పలికింది. గురువారం 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.81,300 వద్ద స్థిర పడింది. ఆభరణాల తయారీలో వినియోగించే 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర వరుసగా మూడో రోజూ రూ.700 వృద్ధితో 81,600 ముగిసింది. గురువారం 99.5శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.80,900 వద్ద స్థిర పడింది. మరోవైపు, శుక్రవారం కిలో వెండి ధర రూ.500 తగ్గి రూ. 93,500 వద్ద ముగిస్తే, బుధవారం రూ.94,000 వద్ద స్థిర పడింది. గతేడాది అక్టోబర్ 31న 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.82,400, 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.82,000లతో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. అంతర్జాతీయ మార్కెట్లో బలహీన ధోరణులు నెలకొన్నా, దేశీయంగా జ్యువెల్లర్లు, వ్యాపారుల నుంచి అధిక డిమాండ్ ఉండటంతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. ఇక మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ తులం ధర రూ.424 (0.54 శాతం) తగ్గి రూ.78,802 వరకూ పెరిగి ముగింపు సమయానికి రూ.78,800లకు చేరుకుందని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ అనలిస్ట్ ఉపాధ్యక్షులు జతిన్ త్రివేది చెప్పారు. మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతోపాటు ద్రవ్యోల్బణంతోపాటు అమెరికా డేటా పాజిటివ్‌గా ఉండటంతో బంగారం ధర పెరుగుదలపై ఆశలు పెరిగాయన్నారు. ఎంసీఎక్స్‌లో శుక్రవారం కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.1,093 (1.18 శాతం) తగ్గి రూ.91,710 పలికింది. అంతర్జాతీయంగా, కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 21.10 డాలర్లు (0.77 శాతం) తగ్గి 2,729.80 డాలర్లకు చేరుకుంది. యూఎస్ హౌసింగ్ అండ్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ డేటా రానున్న నేపథ్యంలో ఔన్స్ బంగారం ధర 2,750 డాలర్ల దిగువకు పడిపోయిందని కోటక్ సెక్యూరిటీస్ కమోడిటీ రీసెర్చ్ అనలిస్ట్ వైస్ ప్రెసిడెంట్ కాయ్నాత్ చెయిన్‌వాలా తెలిపారు. ఎకనమిక్ డేటా బలహీన పడితే ఈ ఏడాది మూడు లేదా నాలుగు సార్లు వడ్డీరేట్లు తగ్గించే అవకాశం ఉందని యూఎస్ ఫెడ్ రిజర్వ్ గవర్నర్ క్రిస్టోఫర్ వాలర్ చెప్పారు. వడ్డీరేట్లు తగ్గితే బంగారం ధరలు పెరుగుతాయన్నారు. మరోవైపు, కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్‌లో 1.47 శాతం తగ్గి ఔన్స్ వెండి ధర 31.26 డాలర్లకు చేరుకుంది.

# భారీగా పతనమైన ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 625.871 బిలియన్ డాలర్లకు పరిమితం



భారత్ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు భారీగా తగ్గాయి. ఈ నెల పదో తేదీతో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వు నిల్వలు 8.714 బిలియన్ డాలర్లు పతనమై 625.871 బిలియన్ డాలర్లకు పడిపోయాయని ఆర్బీఐ శుక్రవారం తెలిపింది. ఈ నెల మూడో తేదీతో ముగిసిన వారంలోనూ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 5.693 బిలియన్ డాలర్లు పతనమై 634.585 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్బీఐ వెల్లడించింది. గత కొన్ని వారాలుగా ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు తగ్గుతూ వస్తున్నాయి. అంతర్జాతీయంగా ఫారెక్స్ మార్కెట్లో అనిశ్చితి నెలకొన్నప్పుడు రూపాయి విలువ పతనం కాకుండా ఆర్బీఐ బహిరంగ మార్కెట్లో డాలర్లు విక్రయిస్తున్నది. 2024 సెప్టెంబర్ నెలాఖరులో ఫారెక్స్ రిజర్వు నిల్వలు రూ.704.885 బిలియన్ డాలర్లతో జీవిత కాల గరిష్టాన్ని తాకాయి. ఈ నెల పదో తేదీతో ముగిసిన వారానికి ఫారిన్ కరెన్సీ అసెట్స్ 9.469 బిలియన్ డాలర్లు తగ్గిపోయి 536.011 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్బీఐ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. బంగారం రిజర్వు నిల్వలు 792 మిలియన్ డాలర్లు క్షీణించి 67.883 బిలియన్ డాలర్ల వద్ద స్థిర పడ్డాయి. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డీఆర్ఎస్).. 33 మిలియన్ డాలర్లు పడిపోయి 17.781 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్)లో భారత్ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 4 మిలియన్ డాలర్లు పతనమై 4.195 బిలియన్ డాలర్లకు పరిమితం అయ్యాయని ఆర్బీఐ వెల్లడించింది.

# ఇన్ఫోసిస్ నారాయణ మూర్తికి షాక్ భారీగా తగ్గిన సంపద

వారానికి 70 గంటల పని దినాన్ని సిఫార్సు చేసిన ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి శుక్రవారం భారీ నష్టాన్ని చవిచూశారు. ఇన్ఫోసిస్ లిమిటెడ్ షేర్లలో దాదాపు 6% పతనమయ్యాయి. ఈ క్రమంలో ఇతర ఐటీ రంగ స్టాక్‌లు, సెన్సెక్స్, నిఫ్టీ వంటి కీలక సూచీలపై ప్రభావం చూపడమే కాకుండా, కంపెనీ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి కుటుంబ సభ్యుల సంపదపై కూడా ప్రభావం పడింది.

### ఈ కారణంగా..

ఇదే సమయంలో బీఎస్ఈలో ఇన్ఫోసిస్ షేర్లు 5.89% తగ్గి రూ. 1,812.70 వద్ద ముగిశాయి. కంపెనీ బలమైన 3 ఫలితాలను నమోదు చేసిన తర్వాత ఈ తగ్గుదల కనిపించింది. ఇందులో 1.7% ఆదాయ వృద్ధి ఉంది. అయితే విశ్లేషకుల ప్రకారం ఈ వృద్ధి ప్రధానంగా పాస్-త్రూ ఆదాయం, ఇన్-ఆర్గానిక్ సహకారం నుంచి వచ్చిందని నమ్ముతున్నారు. అయితే ప్రధాన వ్యాపారంలో మాత్రం ఎటువంటి వృద్ధి కనిపించలేదు. ఇన్ఫోసిస్ తన ఉత్పత్తుల స్థాయిని పెంచేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, నూతన వ్యాపార ఒప్పందాలు లేకపోవడం, పెట్టుబడిదారులలో అనిశ్చితి కలిగించడం, భారీగా వృద్ధి అవకాశాలు లేకపోవడం వంటి విషయాలు ఇన్ఫోసిస్ పెట్టుబడులకు ప్రతికూలంగా మారాయి.

### ఎంత తగ్గిందంటే..

సెప్టెంబర్ త్రైమాసికం చివరి నాటికి మూర్తి కంపెనీలో 0.40% వాటాను కలిగి ఉండగా, ఆయన భార్య సుధా మూర్తి 0.92% వాటాను కలిగి ఉన్నారు. ఆయన కుమారుడు రోహన్ మూర్తి, కుమార్తె, మాజీ బ్రిటిష్ ప్రధాన మంత్రి రిషి సునక్ భార్య అక్షత మూర్తి వరుసగా 1.62%, 1.04% వాటాను కలిగి ఉన్నారు. ఆయన మనవడు ఏకగ్రహ మూర్తి కూడా 0.04% వాటాను కలిగి ఉన్నాడు. ఈ క్రమంలో మూర్తి కుటుంబం మొత్తం 4.02% వాటాను కలిగి ఉంది. దీని విలువ గురువారం దాదాపు రూ. 32,152 కోట్లు ఉండగా, శుక్రవారం షేర్లు పడిపోయిన తర్వాత ఇది రూ. 30,300 కోట్లకు పడిపోయింది. ఫలితంగా కుటుంబ సంపదకు రూ.1,850 కోట్లు తగ్గిపోయింది.



### క్షీణత ఎందుకు సంభవించింది?

3లో పెద్ద ఒప్పందాలు లేకపోవడం, 26లో రెండంకెల వృద్ధి అవకాశాలపై అనిశ్చితి పెట్టుబడిదారుల ఆందోళనలను పెంచింది. ఈ నేపథ్యంలో 25 కి మెరుగైన ఆదాయ మార్గదర్శకత్వం ఉన్నప్పటికీ, 4లో కాలానుగుణ బలహీనత, మూడో పక్ష ఆదాయాలలో క్షీణత వచ్చింది. దీంతో ఇది ఖర్చు తగ్గించే ఒప్పందాలపై ప్రభావం చూపిందని ఇన్ఫోసిస్ యాజమాన్యం తెలిపింది. అయితే వారు ప్రస్తుతం, రిటైల్ రంగాలలో మెరుగుదల సంకేతాలను చూస్తున్నారు. ఇది భవిష్యత్తులో కంపెనీ పనితీరును మెరుగుపరుస్తుందని చెప్పవచ్చు. ఈ రెండు రంగాలలో జాగ్రత్తగా పెరుగుదల ఉంటుందని అంచనా వేసింది. అలాగే విచక్షణా వ్యయంలో పెరుగుదల, బహుళ పరిమాణ రంగాలలో పెరుగుదల భవిష్యత్తులో కంపెనీ పనితీరును మెరుగుపరుస్తుందని భావిస్తున్నారు.

# అత్యంత ధనవంతుడిగా ఎలాన్ మస్క్ 334.3 బిలియన్లకు పెరిగిన సంపద



ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సంపద పెరిగింది. 334.3 బిలియన్ డాలర్ల నికర సంపదతో అత్యంత ధనవంతుడిగా రికార్డులకెక్కారు. టెస్లా షేర్లు పెరుగుదల నేపథ్యంలో ఆయన ఆదాయం మరింత పెరిగింది. ఫోర్బ్స్ ప్రకారం.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆయన విజయంతో మస్క్ షేర్లు పుంజుకున్నాయి. యూఎస్ ఎన్నికల తర్వాత టెస్లా షేర్లు ఏకంగా 40శాతం వరకు పెరిగాయి. కంపెనీ స్టాక్స్ శుకవారం 3.8శాతం లాభంతో 352.56 డాలర్ల వద్ద ముగిసింది. గత మూడేళ్లలో ఇంత స్థాయికి పెరగడం ఇదే తొలిసారి. స్టాక్స్ పెరుగుదల నేపథ్యంలో మస్క్ సంపద 7 బిలియన్లు పెరుగుదల నమోదైంది. కొత్తగా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్‌తో ఎలాన్ మస్క్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ క్రమంలో పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచింది. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌కు మద్దతుగా ఎలాన్ మస్క్ ప్రచారం నిర్వహించారు. ఆయనకు 100 మిలియన్ డాలర్స్‌ని విరాళంగా అందించారు. అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక ట్రంప్.. మస్క్‌ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ చీఫ్‌గా నియమించారు. భారతీయ వ్యాపారవేత్త వివేక్ రామస్వామితో కలిసి ఈ హోదాలో పని చేయనున్నారు. ప్రస్తుతం ఫోర్బ్స్ కుబేరుల జాబితాలో 235.3 బిలియన్లతో ఒరాకిల్ చైర్మన్ లారీ ఎల్లిసన్ రెండోస్థానంలో ఉన్నారు. ఎల్లిసన్ కంటే 80 బిలియన్ల సంపదతో కుబేరుల జాబితాలో మస్క్ నెంబర్ వన్‌గా నిలిచారు. మస్క్ సంపదలో ఎక్కువ సంపద టెస్లా నుంచే వస్తున్నది. అయితే, చారిత్రాత్మకంగా ఆదాయం పెరిగినా.. టెస్లా షేర్లు 2021 చివరి మాసం తర్వాత ఆల్‌టైమ్ హై నుంచి 14శాతం వరకు తగ్గాయి.

# జనవరి నుంచి బీఎండబ్ల్యూ కార్ల ధరలు పిరం మూడు శాతం వరకూ



ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెజ్ బెంజ్ కార్ల తయారీ సంస్థ బాటలోనే బీఎండబ్ల్యూ ఇండియా పయనించనున్నది. జనవరి ఒకటో తేదీ నుంచి తన కార్ల ధరలు మూడు శాతం పెంచనున్నట్లు బీఎండబ్ల్యూ ఇండియా శుక్రవారం తెలిపింది. కార్ల మోడల్ వారీగా ధర పెరుగుతుందని పేర్కొంది. సాధారణంగా బీఎండబ్ల్యూ ఇండియా ఏటా రెండుసార్లు కార్ల ధరలు పెంచుతుంది. ఇన్ పుట్ కాస్ట్ పెరిగిపోవడంతో కార్ల తయారీ సంస్థలు కార్ల ధరలు పెంచుతాయి. ఇన్‌పుట్ కాస్ట్‌లో మెటీరియల్ కాస్ట్ ప్రధానంగా ఉంటుంది. దేశీయంగా తయారు చేస్తున్న బీఎండబ్ల్యూ 2 సిరీస్ గ్రాన్ కూపే, బీఎండబ్ల్యూ 3 సిరీస్ లాంగ్ వీల్ బేస్, బీఎండబ్ల్యూ 5 సిరీస్ లాంగ్ వీల్ బేస్, బీఎండబ్ల్యూ 7 సిరీస్ లాంగ్ వీల్ బేస్, బీఎండబ్ల్యూ ఎక్స్1, బీఎండబ్ల్యూ ఎక్స్3, బీఎండబ్ల్యూ ఎక్స్5, బీఎండబ్ల్యూ ఎక్స్ 7, బీఎండబ్ల్యూ ఎం340ఐ కార్లతోపాటు కంప్లీట్లీ బిల్ట్ అప్ యూనిట్లు (సీబీయూ)గా తీసుకొస్తున్న బీఎండబ్ల్యూ ఐ4, బీఎండబ్ల్యూ ఐ5, బీఎండబ్ల్యూ ఐ7, బీఎండబ్ల్యూ ఐ7 ఎం70, బీఎండబ్ల్యూ ఐఎక్స్1, బీఎండబ్ల్యూ ఐఎక్స్, బీఎండబ్ల్యూ జడ్4 ఎం40ఐ, బీఎండబ్ల్యూ ఎం2 కూపే, బీఎండబ్ల్యూ ఎం4 కాంపిటీషన్, బీఎండబ్ల్యూ ఎం4 సీఎస్, బీఎండబ్ల్యూ ఎం5, బీఎండబ్ల్యూ ఎం8 కాంపిటీషన్ కూపె, బీఎండబ్ల్యూ ఎక్స్ఎం (హైబ్రీడ్) కార్ల ధరలు పెరుగనున్నాయి. మెర్సిడెజ్ బెంచ్ కూడా జనవరి ఒకటో తేదీ నుంచి తన కార్ల ధరలు మూడు శాతం పెరుగుతాయని తెలిపింది.




# ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ 2.40 రెట్లు సబ్‌స్క్రిప్షన్..!


ఎన్టీపీసీ అనుబంధ సంప్రదాయేతర ఇంధన వనరుల సంస్థ ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ ఐపీఓ 2.40 రెట్లు సబ్ స్క్రైబ్ అయ్యింది. ఐపీఓ ద్వారా వాటాల విక్రయం శుక్రవారంతో ముగిసింది. రూ.10 వేల కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ ఐపీఓకు వెళ్లింది. 59,31,67,575 షేర్లకు 1,42,65,07,242 బిడ్లు దాఖలయ్యాయి. అంటే 2.40 రెట్లు అధికంగా ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ ఐపీఓ సబ్ స్క్రైబ్ అయిందని ఎన్ఎస్ఈ డేటా చెబుతోంది. ఇక రిటైల్ ఇండివిడ్యుయల్ ఇన్వెస్టర్లు 3.39 రెట్లు సబ్‌స్క్రైబ్ చేశారు. క్వాలిఫైడ్ ఇన్‌స్ట్యూషనల్ ఇన్వెస్టర్లు 3.32 రెట్లు సబ్‌స్క్రైబ్ చేస్తే, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు 81 శాతం సబ్‌స్క్రైబ్ చేశారు. యాంకర్ ఇన్వెస్టర్ల ద్వారా ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ రూ.3,960 కోట్ల నిధులు సేకరించింది. తాజా షేర్ల జారీ ద్వారా ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ నిధులు సేకరించింది. ఐపీఓలో షేర్ ధర రూ.102–108గా నిర్ణయించింది. ఐపీఓ ద్వారా సేకరించిన నిధులను ఎన్టీపీసీ రెన్యూవబుల్ ఎనర్జీ (ఎన్ఆర్ఈఎల్) రుణాల చెల్లింపు, కార్పొరేట్ అవసరాలకు వినియోగానికి ఖర్చు చేయనున్నది. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ ఐపీఓ లీడ్ మేనేజర్లుగా ఐడీబీఐ క్యాపిటల్ మార్కెట్స్ అండ్ సెక్యూరిటీస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్ (మాజీ ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్), నువామా వెల్త్ మేనేజ్మెంట్ వ్యవహరించాయి.

# 17.7 బిలియన్ డాలర్లు పతనం 657.89 బిలియన్ డాలర్లకు ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు



ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు మరోమారు తగ్గుముఖం పట్టాయి. ఈ నెల 15తో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 17.7 బిలియన్ డాలర్లు పతనమై 657.89 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్బీఐ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ నెల ఎనిమిదో తేదీతో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు తగ్గి 675.65 బిలియన్ డాలర్లకు చేరాయి. ఈ నెల 15తో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వ్ నిల్వల్లో ప్రధానమైన ఫారిన్ కరెన్సీ అసెట్స్ (ఎఫ్‌సీఏఎస్) 15.5 బిలియన్ డాలర్లు క్షీణించి 569.84 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. బంగారం రిజర్వు నిల్వలు 2 బిలియన్ డాలర్లు తగ్గి 65.7 బిలియన్ డాలర్ల వద్ద ముగిశాయి. ఇక స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్డీఆర్ఎస్) 94 మిలియన్ డాలర్లు పతనమై 18 బిలియన్ డాలర్ల వద్ద నిలిచాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్)లో భారత్ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 51 మిలియన్ డాలర్లు క్షీణించి 4.2 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.

# కొంపముంచిన ఓలా ఎలక్ట్రిక్ ఆ నిర్ణయంతో అందరికీ షాక్




ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల మార్కెట్ లో ఓలా సంస్థకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ కంపెనీ విడుదల చేసిన ఈవీల విక్రయాలు పెద్ద ఎత్తున జరిగాయి. స్టైలిష్ లుక్, బెస్ట్ ఫీచర్లు, అనేక ప్రత్యేకతలలో ఓలా వాహనాలు మార్కెట్ లో అడుగుపెట్టాయి. వాటికి ప్రజల నుంచి విపరీతమైన ఆదరణ లభించింది. దీంతో ఆ మార్కెట్ లో దాదాపు 20 శాతం స్థానాన్ని ఓలా ఆక్రమించింది. ఎంత వేగంగా ఎదిగిందో అంతే స్థాయిలో ఓలా విమర్శలు ఎదుర్కొంది. ముఖ్యంగా ఈ కంపెనీ ఈవీ బైక్ లు సర్వీస్ విషయంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. వాటి పనితీరు బ్గాగాలేదంటూ కస్టమర్లు సోషల్ మీడియాలో ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కంపెనీ షేర్లు కూడా పడిపోయాయి. ఈ నేపథ్యంలో ఓలా తన ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 500 మందికి తొలగించేందుకు నిర్ణయ తీసుకుంది. భవిష్ అగర్వాల్ యాజమాన్యంలో నడుస్తున్న ఓలా ఎలక్ట్రిక్ ప్రస్తుతం ఒడిదొడుకులను ఎదుర్కొంటోంది. ఇప్పటికే సర్వీస్ విషయంలో భారీ ఎత్తున విమర్శలు వస్తున్న సమయంలో కొత్తగా తన ఉద్యోగులను తొలగించాలనే నిర్ణయంతో మరో షాక్ ఇచ్చింది. కంపెనీ తన పునర్ వ్యవస్టీకరణలో భాగంగా వివిధ విభాగాల్లో వేర్వేరు స్థాయిలో ఉన్న ఉద్యోగులకు లేఅఫ్ ప్రకటించనుంది. ఓలా కంపెనీలో ఉద్యోగుల తొలగింపు జూలై నుంచే కొనసాగుతోందని తెలుస్తోంది. ఈ నెలాఖరు నాటికి ఈ ప్రక్రియ పూర్తికానుంది. అనంతరం ఉన్న ఉద్యోగులను ఉపయోగించుకుని తద్వారా మార్జిన్లు, లాభాలను పెంచుకోవాలని కంపెనీ భావిస్తోందని సమాచారం. ఈ కంపెనీ ఈ ఏడాది మార్చి నాటికి 4011 మంది ఆన్ రోల్ ఉద్యోగులను కలిగి ఉంది. ఓలా ఎలక్ట్రిక్ కంపెనీలో జరుగుతున్న మార్పులు కొత్తమే కాదు. గతంలో ఇలా ఉద్యోగులు తొలగించిన సందర్భాలు కూడా ఉన్నాయి. మారుతున్న వ్యాపార వ్యూహాలకు అనుగుణంగా గతంలోనూ ఇదే తరహా లేఆఫ్ ప్రక్రియను ప్రారంభించింది. తన ఎలక్ట్రిక్ వ్యాపారం కోసం కార్లు, క్లౌడ్ కిచెన్, కిరాణా డెలివరీ అనే మూడు వ్యాపారాలను మూసివేసింది. దీనివల్ల దాదాపు వెయ్యి మంది ఉద్యోగులు రోడ్డున పడ్డారు. ఓలా కంపెనీని ప్రస్తుతం అనేక వివాదాలు చుట్టుముట్టాయి. సంస్థ కార్యకలాపాలు, సేవల విషయంలో వినియోగదారుల నుంచి పలు ఫిర్యాదులు వస్తున్నాయి. వినియోగదారుల హక్కుల ఉల్లంఘణ, తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేశారంటూ ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ విషయంలో సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ షోకాజ్ నోటీసులు ఇచ్చింది. దీనిపై కంపెనీ స్పందించి దాదాపు 99 శాతం ఫిర్యాదులను పరిష్కరించినట్టు వివరణ ఇచ్చింది. అలాగే ఓలా వ్యవస్థాపకుడు భవీష్ అగర్వాల్, కమెడియల్ కునాల్ కమ్రా మధ్య సోషల్ మీడియాలో వివాదం కూడా జరిగింది. అయితే ఎన్ఎస్ఈలో ఓలా ఎలక్ట్రిక్ షేరు విలువ స్వల్పంగా లాభపడి రూ.68 వద్ద కొనసాగుతోంది. ఇదే ఈ కంపెనీకి కొంచెం ఊరట నిచ్చే అంశం.

## కొత్త టెన్నిస్ స్కూటర్ మార్కెట్‌ను ఆడేసుకుంటుందా

# ఇటాలియన్ బ్రాండ్ ప్రత్యేకతలు ఇవే





ద్విచక్ర వాహనాలకు మన దేశం అతి పెద్ద మార్కెట్ గా మారుతోంది. జనాభాతో పాటు ఆదాయాలు కూడా పెరుగుతుండడంతో కొనుగోలు శక్తి బాగుంది. ఇదే సమయంలో కనీస అవసరంగా మారిన ద్విచక్ర వాహనాలను ప్రతి ఒక్కరూ కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల హవా నడుస్తోంది. మన దేశంలోనూ కూడా వాటికే ప్రాధాన్యం పెరుగుతోంది. ప్రపంచంలోని దిగ్గజ కంపెనీలన్నీ ఎలక్ట్రిక్ స్కూటర్లను తయారు చేస్తున్నాయి. దీంతో రోజుకో మోడల్ మార్కెట్ లోకి విడుదలవుతోంది. ఈ జాబితాలోకి ప్రముఖ ఇటాలియన్ బ్రాండ్ వెలోసిఫెరో చేరింది. ఈ కంపెనీ తయారు చేసిన వీఎల్ఎఫ్ టెన్నిస్ 1500 డబ్ల్యూ మన దేశంతో విడుదలైంది. ఈ స్కూటర్ ధర, ప్రత్యేకతలు ఇలా ఉన్నాయి. భారతదేశంలోని ఆటో మార్కెట్ లోకి ప్రవేశిస్తున్నామని ఈ ఏడాది ప్రారంభంలో ఇటాలియన్ ఎలక్ట్రిక్ టూ వీలర్ బ్రాండ్ వెలోసిఫెరో (వీఎల్ఎఫ్) ప్రకటించింది. దానికి అనుగుణంగానే వీఎల్ఎఫ్ టెన్నిస్ 1500 డబ్ల్యూ ఎలక్ట్రిక్ స్కూటర్ ను విడుదల చేసింది. దీని ధర రూ.1.29 లక్షలు (ఎక్స్ షోరూమ్) గా నిర్ధారించింది. మహారాష్ట్రలోని కోల్హాపూర్ లో ఉన్న ప్లాంట్ లో ఈ స్కూటర్ ను తయారు చేస్తున్నారు. కేఏడబ్ల్యూ వెలోస్ మోటార్స్ ప్రైవేటు లిమిటెడ్ తో ఈ సంస్థకు భాగస్వామ్యం ఉంది. టెన్నిస్ 1500 డబ్ల్యూ ఎలక్ట్రిక్ మోటారు నుంచి 157 గరిష్ట టార్క్ విడుదల అవుతుంది. దీనిలో 2.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఏర్పాటు చేశారు. దీన్ని ఒక్కసారి పూర్తిగా చార్జింగ్ చేస్తే దాదాపు 130 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. గంటకు గరిష్టంగా 65 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. 720 వ్యాట్ చార్జర్ ను ఉపయోగించి కేవలం మూడు గంటల్లోనే బ్యాటరీని వంద శాతం చార్జింగ్ చేసుకోవచ్చు. వీఎల్ఎఫ్ టెన్నిస్ స్కూటర్ ప్రత్యేకతల విషయానికి వస్తే ముందు భాగంలో టెలిస్కోపిక్ ఫోర్కులు, వెనుక వైపు మోనోషాక్ సెటప్ పై అధిక స్టీల్ ఫ్రేమ్ ను ఏర్పాటు చేశారు. ముందు, వెనుక రెండు చక్రాలకు డిస్క్ బ్రేకులు ఉన్నాయి. రెండు వైపులా 12 అంగుళాల రిమ్ములకు 110/80 సెక్షన్ టైర్లను వాడారు. ఈ స్కూటర్ బరువు కేవలం 88 కిలోలు మాత్రమే. సీటు ఎత్తు 780 ఎంఎం, గ్రౌండ్ క్లియరెన్స్ 140 ఎంఎంగా ఉన్నాయి. సీటు కింద కేవలం హాఫ్ ఫేస్ హెల్మెట్ ను ఉంచడానికి మాత్రమే చోటు ఉంటుంది. టెన్నిస్ స్కూటర్ లో ఎల్ఈడీ హెడ్ లైట్, ఎల్ఈడీ టైల్ లైట్, ఐదు అంగుళాల టీఎఫ్ టీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఎరుపు, తెలుపు, బూడిద రంగులలో అందుబాటులో ఉంటుంది. వీఎల్ఎఫ్ టెన్నిస్ స్కూటర్ ప్రపంచ వ్యాప్తంగా రెండు వేరియంట్లలో అందుబాటులోకి వచ్చింది. అయితే మన దేశంలో 1500 డబ్ల్యూ వేరియంట్ మాత్రమే దొరుకుతుంది. అంతర్జాతీయ మార్కెట్ లోకి 4000డబ్ల్యూ వేరియంట్ ను తీసుకువెళ్లారు. మన దేశంలో మార్కెట్ ను శాసిస్తున్న ఏథర్ 450 ఎక్స్, టీవీఎస్ ఐక్యూబ్, బజాజ్ చేతక్, వీడా వీ1 ఈవీలకు వీఎల్ఎఫ్ టెన్నిస్ గట్టి పోటీ ఇస్తుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఇది లేకపోతే రోజు గడవదు ఈ వ్యాపారంతో నష్టం అనేదే ఉండదు



ప్రస్తుతం వ్యవసాయంపై మక్కువ పెరుగుతోంది. ముఖ్యంగా యువత వినూత్న పద్ధతుల్లో వ్యవయాసం చేస్తూ భారీగా లాభాలు ఆర్జిస్తున్నారు. నిత్యం డిమాండ్ ఉండే అలాంటి ఒక బెస్ట్ బిజినెస్ ఐడియా గురించి ఈ రోజు తెలుసుకుందాం... ఏ వ్యాపారం చేయాలన్నా ముందుగా వచ్చే అనుమానం వ్యాపారం బాగా నడుస్తుందా లేదా అనే. అయితే ప్రతీరోజూ అవసరపడే వస్తువులను వ్యాపారంగా మార్చుకుంటే భారీగా లాభాలు పొందొచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అలాంటి వాటిలో కొత్తమీర ఒకటి. మార్కెట్లో ఎన్ని రకాల కూరగాయలు కొనుగోలు చేసినా చివరిలో కొత్తమీర లేనిది తిరిగిరాము. ఇలాంటి కొత్తమీరను పెంచడం ద్వారా ఊహకందని లాభాలను ఆర్జించవచ్చని చెబుతుంటారు. కొత్తిమీర సాగుకు పెద్దగా స్థలం, పెట్టుబడి కూడా అవసరం లేదు. మార్కెట్లో నిత్యం డిమాండ్ ఉండే కొత్తిమీర సాగుతో చాలా మంది రైతులు లాభాలు ఆర్జిస్తున్నారు. ఇంతకీ కొత్తిమీర సాగు చేయడానికి ఎంత పెట్టుబి అవసరం ఉంటుంది.? లాభాలు ఎలా ఉంటాయి.? లాంటి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. ఎకరా స్థలంలో కొత్తమీర సాగు చేయడానికి కేవలం రూ. 15 నుంచి రూ. 20 వేలు మాత్రమే అవుతోంది. ఒక ఎకరాలో పండిన కొత్తమీరను విక్రయించడం ద్వారా సుమారు రూ. 50 నుంచి రూ. 60 వేల వరకు లాభాలు ఆర్జించవచ్చు. ఈ లెక్క చూసుకుంటే ఎకరానికి సుమారు రూ. 35 వేల నుంచి రూ. 40 వేల వరకు లాభం పొందొచ్చన్నమాట. ఇక కొత్తమీర సాగును అక్టోబర్ నెలలో ప్రారంభిస్తే మంచిదని నిపుణులు చెబుతుంటారు. ఎకరంన్నర పొలంలో 15 నుంచి 20 కిలోల విత్తనాలను వసుకోవచ్చు. ఇక నీరు కూడా తక్కువే అవసరపడుతుంది. డ్రిప్ ద్వారా నీటిని అందించాల్సి ఉంటుంది. సాధారణంగా కొత్తమీర పంట రెండున్నర నుంచి మూడు నెలల్లో చేతికి వస్తుంది. కానీ రైతులు దాని పచ్చి ఆకులను విత్తిన ఒక నెల తర్వాత విక్రయించడం ద్వారా ఆదాయాన్ని పొందొచ్చు. ఖాళీ స్థలం ఉండి మంచి నీటి సదుపాయం ఉంటే కొత్తమీర బెస్ట్ వ్యాపారంగా భావించాలి. కొత్తమీరను మార్కెట్లలో హోల్ సేల్‌లో విక్రయించుకోవడం వల్ల మంచి లాభాలు ఆర్జించవచ్చు. కొన్ని సందర్భాల్లో ఒక్క కొత్తమీర కట్ట రూ. 5 పలికిన సందర్భాలు కూడా ఉంటాయి. ముఖ్యంగా సమ్మర్ నాటికి పంట చేతికొచ్చేలా ప్లాన్ చేసుకుంటే లక్షల ఆదాయాన్ని ఆర్జించవచ్చు.

# బంగారం ధర రూ.64 వేలకు పడిపోనుందా ధరలు ఎప్పుడు తగ్గుతాయి




గత మూడు నాలుగు రోజులుగా బంగారం ధరల్లో పెరుగుదల కనిపిస్తోంది. అప్పటి నుండి, బంగారం ఆస్తులలో పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారులు చాలా ప్రయోజనాలను పొందారు. అయితే ఇన్వెస్టర్ల బంపర్ ఎర్నింగ్స్ చూసి మీరు బంగారాన్ని ఇన్వెస్ట్ చేయాలని లేదా కొనుగోలు చేయాలని ఆలోచిస్తున్నట్లయితే, ఈ వార్త మీకు ఉపయోగపడుతుంది. రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ సొల్యూషన్స్ యూనిట్ అయిన నివేదిక ప్రకారం.. బంగారంపై పెట్టుబడి పెట్టే వ్యక్తులుముందుకు వెళ్లడం కష్టంమే. నివేదిక ప్రకారం, వచ్చే ఏడాది అంటే 2025లో బంగారం ధర భారీగా తగ్గే అవకాశం ఉందని తెలుస్తోంది. బంగారం ధర ప్రస్తుత స్థాయి కంటే 15 శాతం తగ్గవచ్చు. ఇదే జరిగితే వచ్చే ఏడాది దేశీయ మార్కెట్లో బంగారం ధర 10 గ్రాములకు రూ.64,000 స్థాయికి చేరవచ్చని నివేదిక పేర్కొంది. వచ్చే ఏడాది బంగారం తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది. అయితే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించినప్పటి నుంచి బంగారం ధర తగ్గుముఖం పట్టింది. దీని తర్వాత కూడా, వచ్చే ఏడాది బంగారం ధరలో పెద్ద హెచ్చుతగ్గులు ఉండవచ్చు. వడ్డీరేట్లలో కోత, అమెరికా ఆర్థిక వ్యవస్థలో మెరుగుదల, డాలర్ బలపడటం ఇందుకు ప్రధాన కారణాలు.

**ఏజెన్సీ అంచనాలు ఖచ్చితమైనవి...**

బంగారం ధరకు సంబంధించి అంచనాలు చాలా వరకు ఖచ్చితమైనవని గమనించాలి. %దీవీ×% 2024 సంవత్సరానికి బంగారం ధర ఔన్సుకు 2,375 వద్ద దాని మునుపటి అంచనాను కొనసాగించింది. సంవత్సరానికి బంగారం సగటు ధర ఔన్సుకు %వి%2,352 వద్ద ఉంది. అయితే, ట్రంప్ విజయం తర్వాత బంగారం ధరలో భారీ పతనం కనిపించింది. ఈ కాలంలో పెట్టుబడిదారులు బంగారం నుండి డబ్బును ఉపసంహరించుకున్నారు. ఇతర ఎంపికలలో పెట్టుబడి పెట్టారు. 2025 మొదటి త్రైమాసికంలో జనవరి మార్చి మధ్య బంగారం ధర డాలర్‌కు 2,200 నుండి 2,600 మధ్య ఉండవచ్చని అంచనా వేసింది. ప్రస్తుతం ప్రపంచ మార్కెట్‌లో బంగారం ధర ఔన్స్‌కు 2,600 డాలర్లుగా ఉంది. ప్రస్తుతం బంగారం దిగుమతిపై 6 శాతం సుంకం విధిస్తున్నారు. బీఎంఐ అంచనా ప్రకారం, గ్లోబల్ మార్కెట్‌లో బంగారం ధర %వి%2,200 కంటే తక్కువగా ఉంటే, అది ప్రస్తుత రేటు కంటే దాదాపు 15 శాతం తక్కువగా ఉంటుంది. ధరను పరిశీలిస్తే దేశీయ మార్కెట్‌లో దీని ధర రూ.64,200 వరకు రావచ్చని నివేదికల ద్వారా తెలుస్తోంది. బంగారం ధరకు సంబంధించి కామా జ్యువెలరీ ఎండి కొలిన్ షా మనీ9 లైవ్‌తో మాట్లాడుతూ.. ప్రపంచ, దేశీయ మార్కెట్లలో బంగారం ధరలో కరెక్షన్ కనిపించిందని చెప్పారు. గ్లోబల్ మార్కెట్లలో అత్యధికంగా ఉన్న బంగారం ధరలు 6 శాతానికి పైగా తగ్గాయని, దేశీయ మార్కెట్లలో 3.7 శాతానికి పైగా తగ్గాయని షా చెప్పారు. భారత్‌లో బంగారం కొనేందుకు ఇదో పెద్ద అవకాశం. ముఖ్యంగా భారతదేశంలో పెళ్లిళ్ల సీజన్ అయిన ప్రస్తుత కాలంలో దీన్ని కొనుగోలు చేయవచ్చని అన్నారు.

## కింగ్‌ఫిషర్ టవర్స్‌లో కోట్లు ఖరీదైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన ఇన్ఫీ నారాయణమూర్తి



ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి లగ్జరీ అపార్ట్‌మెంట్ ను కొనుగోలు చేసినట్లు తెలిసింది. బెంగళూరు లోని ప్రఖ్యాత కింగ్‌ఫిషర్ టవర్స్ లో రూ.50 కోట్లు వెచ్చించి విలాసవంతమైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసినట్లు సమాచారం. నివేదికల ప్రకారం.. నాలుగు బెడ్‌రూమ్‌ల ఈ ఫ్లాట్ 8,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో 16వ అంతస్తులో ఉంది. మొత్తం ఐదు విలాసవంతమైన కార్లను పార్క్ చేసుకోవచ్చు. ముంబైకి చెందిన ఓ వ్యాపారవేత్త నుంచి ఈ ఫ్లాట్‌ను మూర్తి కొనుగోలు చేశారు. కాగా, నాలుగేళ్ల క్రితం నారాయణమూర్తి భార్య సుధామూర్తి అదే కాంప్లెక్స్‌లోని 23వ అంతస్తులో రూ.29 కోట్లతో ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. కింగ్‌ఫిషర్ టవర్స్ బెంగళూరు నడిబొడ్డున యూబీ సిటీలో ఉంది. ఇది కింగ్ ఫిషర్ అధినేత విజయ్ మాల్యా పూర్వీకుల ఇళ్లు ఉన్న స్థలం. దాదాపు 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ స్థలాన్ని విజయ్ మాల్యా- ప్రెస్టీజ్ గ్రూప్ రెండు కలిసి అభివృద్ధి చేశాయి. 34 అంతస్తుల కింగ్‌ఫిషర్ టవర్స్‌లో మూడు బ్లాక్‌లు ఉన్నాయి. వీటిలో 81 అల్ట్రా-లగ్జరీ అపార్ట్‌మెంట్‌లు ఒక్కొక్కటి 8,000 చదరపు అడుగుల విస్తీర్ణం కంటే ఎక్కువ స్థలంలో ఉన్నాయి. 2010లో ప్రాజెక్ట్ మొదటిసారి ప్రారంభించబడినప్పుడు, ఫ్లాట్‌లు చదరపు అడుగులకు రూ.22,000 చొప్పున అమ్ముడయ్యాయి. ప్రస్తుతం మూర్తి చదరపు అడుగు రూ.59,500తో కొనుగోలు చేసినట్లు తెలిసింది.

## మారుతి కార్ల ధరలు మరింత పైకి

**4 శాతం వరకు పెంచబోతున్న సంస్థ**




కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ కూడా కొనుగోలుదారులకు షాకిచ్చింది. నూతన సంవత్సరంలో వాహనాలు కొనుగోలు చేసేవారి జేబులకు మరిన్ని చిల్లులు పడనున్నాయి. జనవరి నుంచి కార్ల ధరలను 4 శాతం వరకు పెంచుతుండటమే ఇందుకు కార ణం. ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు నిర్వహణ ఖర్చులు అధికమవడం వల్లనే కార్ల ధరలు పెంచాల్సి వస్తున్నదని కంపెనీ బీఎస్ఈకి సమాచారం అందించింది. సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో ఆయా మాడళ్లు నాలుగు శాతం వరకు పెరగనున్నాయి. ఫారెక్స్ మార్కెట్లో కరెన్సీ హెచ్చుతగ్గుదలకారణంగా సంస్థపై పడుతున్న అదనపు భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా కొంతమేర ధరలు పెంచినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం సంస్థ ఆల్టో నుంచి మల్టీ-యుటిలిటీ వాహనమైన ఇన్విక్టో మాడల్‌ను దేశీయంగా విక్రయిస్తున్నది. ఇప్పటికే హ్యుందాయ్ మోటర్ రూ.25 వేల వరకు ధరలు పెంచగా, లగ్జరీ కార్ల తయారీ సంస్థయైన మెర్సిడెజ్-బెంజ్, బీఎండబ్ల్యూ, ఆడీలు తమ వాహన ధరలు పెంచుతున్నట్లు ఇప్పటికే ప్రకటించాయి కూడా.

### మహీంద్రా, ఎంజీ కూడా..

మహీంద్రా, ఎంజీ మోటర్ కూడా వాహన ధరలను పెంచబోతున్నట్లు ప్రకటించాయి. జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు తెలిపింది. రవాణ ఖర్చులతోపాటు ఇతర ఖర్చులు పెరగడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని పేర్కొంది.

## బంగారం కడ్డీలపై హాల్‌మార్కింగ్!




బంగారం కడ్డీలపై కూడా హాల్‌మార్కింగ్ తప్పనిసరి చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే తెలిపారు. భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ఏర్పాటు చేసిన రత్నాలు-ఆభరణాల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. బంగారు ఆభరణాలపై 2021 నుంచి హాల్‌మార్కింగ్ తప్పనిసరిగా అమలు చేస్తున్న విషయం తెలిసిందే. వినియోగదారుల ప్రయోజనాలు కాపాడటానికి, ముఖ్యంగా కొనుగోలుదారులకు నాణ్యమైనవి అందించాలనే ఉద్దేశంతో ఈ హాల్‌మార్క్‌ను తప్పనిసరి చేస్తున్నట్లు చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న జెమ్స్ అండ్ జ్యూవెల్లరీ రంగం లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. నాలుగేండ్ల క్రితం అమలులోకి వచ్చిన హాల్‌మార్కింగ్ విధానంతో 40 కోట్లకు పైగా బంగారు ఆభరణాలు హాల్‌మార్కింగ్ వేసుకున్నట్లు తెలిపారు. 2023లో 44 బిలియన్ డాలర్లుగా ఉన్న దేశీయ బంగారు, ఆభరణాల మార్కెట్ 2030 నాటికి 134 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందన్న విశ్వాసాన్ని ఆమె వ్యక్తంచేశారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద బంగారం ఎగుమతి కలిగిన భారత్..మొత్తం ఎగుమతుల్లో వీటి వాటా 3.5 శాతంగా ఉన్నదన్నారు. ఇప్పటి వరకు 1.95 లక్షల రిజిస్టర్డ్ జ్యూవెల్లర్లు హాల్‌మార్కింగ్ ఆభరణాలను విక్రయిస్తున్నారు.

## త్వరలో ఐపీఓకు ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా




దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ మేజర్ ఎల్‌జీ అనుబంధ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా త్వరలో ఐపీఓకు రానున్నది. ఇందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ 'సెబీ'కి ముసాయిదా పత్రాలు సమర్పించింది. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) రూపంలో ఈ ఐపీఓ జరంగబోతున్నది. రూ.15,237 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓకు వెళుతోంది. ఈ ఐపీఓలో ఎల్‌జీ ప్రమోటర్ సంస్థ 'ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఐఎన్సీ 10.18 కోట్ల షేర్లు విక్రయిస్తుంది. మోర్గాన్ స్టాన్లీ, యాక్సిస్ క్యాపిటల్, బోఫా సెక్యూరిటీస్, సిటీ గ్రూప్ బుక్, జేపీ మోర్గాన్ సంస్థలు ఐపీఓ మేనేజర్లుగా వ్యవహరిస్తాయి. దక్షిణ కొరియా ఆటో మేజర్ హ్యుండాయ్ మోటార్ ఇండియా ఐపీఓ ద్వారా రూ.27 వేల కోట్ల నిధులు సేకరించిన కొన్ని రోజులకే ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓకు వెళ్లడం ఆసక్తికర పరిణామం. దేశంలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా.. వాషింగ్ మిషన్లు, టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు విక్రయిస్తున్నది.

# 7.2 కాదు.. 6.6 శాతమే!



**జీడీపీ వృద్ధి అంచనాలకు ఆర్బీఐ కోత**
**దేశ ఆర్థిక వ్యవస్థలో మందగమనం ఛాయలు**
**ద్రవ్యోల్బణం 4.8 శాతానికి పెరగొచ్చు**
**తాజా ద్రవ్యసమీక్షలో రిజర్వ్ బ్యాంక్**
**కీలక వడ్డీరేట్లు ఈసారీ యథాతథం**
**సీఆర్ఆర్ అర శాతం తగ్గింపు**

దేశ ఆర్థిక వ్యవస్థలో మందగమనం ఛాయలు.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తాజా ద్రవ్యసమీక్షలో ప్రస్ఫుటంగా కనిపించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను ఆర్బీఐ తగ్గించిన జీడీపీ వృద్ధిరేటు అంచనాలే ఇందుకు నిదర్శనం. ఈసారి 6.6 శాతానికే వృద్ధిరేటు పరిమితం కావచ్చని ఆర్బీఐ పేర్కొన్నది మరి. గతంలో 7.2 శాతంగా ఈ అంచనా ఉండటం గమనార్హం. ఇప్పటికే ఈ జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో దేశ జీడీపీ అధికారిక గణాంకాలు 7 త్రైమాసికాల కనిష్ఠాన్ని తాకుతూ 5.4 శాతంగానే నమోదైన విషయం తెలిసిందే. దీనిపై కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు (సీఈఏ) కూడా ఒకింత ఆందోళన వెలిబుచ్చిన సంగతి విదితమే. కాగా, అకాల వర్షాలు ఆగిపోతే, కేంద్ర ప్రభుత్వం మౌలిక రంగాభివృద్ధికి పెట్టుబడులను పెడుతూపోతే వృద్ధిరేటు తిరిగి పుంజుకోవచ్చన్న ఆశాభావాన్ని శుక్రవారం ద్రవ్యసమీక్ష అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఆయా రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలతో పంటలు దెబ్బతింటున్నాయని, ఇది ద్రవ్యోల్బణాన్ని మరింత ఎగదోయవచ్చన్న ఆందోళననూ కనబర్చారు. ఇదిలావుంటే ఊహించినట్టుగానే తాజా ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలోనూ రెపో రేటు జోలికి ఆర్బీఐ వెళ్లలేదు. ఆరుగురు సభ్యుల ద్రవ్యవిధాన కమిటీలో నలుగురు కీలక వడ్డీరేట్లను యథాతథంగానే ఉంచేందుకు మొగ్గుచూపారు.

### ధరలు తగ్గవ్

ధరలు ఇప్పట్లో తగ్గేలా లేవని ఆర్బీఐ తేల్చేసింది. ఈ క్రమంలోనే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను రిటైల్ ద్రవ్యోల్బణం అంచనాను పావు శాతానికిపైగా పెంచేసింది. 4.8 శాతంగా ప్రకటించింది. మునుపు ఇది 4.5 శాతంగానే ఉండటం గమనార్హం. ఇక ఆహారోత్పత్తుల ధరలు అదుపులోకి రావడం లేదని, దీంతో ఈ అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలోనూ రిటైల్ ద్రవ్యోల్బణం పెరిగేందుకే అవకాశాలున్నాయని ఆర్బీఐ గవర్నర్ దాస్ చెప్తున్నారు. 5.7 శాతంగా నమోదు కావచ్చున్నారు. అయితే జనవరి-మార్చిలో 4.5 శాతానికి దిగిరావచ్చన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ ఏడాది అక్టోబర్‌లో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 6.2 శాతానికి చేరిన సంగతి విదితమే. గత ఏడాది సెప్టెంబర్ తర్వాత ఈ స్థాయికి వెళ్లడం ఇదే తొలిసారి. కూరగాయలు, వంటనూనెలు, పప్పుధాన్యాల రేట్లకు రెక్కలు తొడగడమే ఇందుకు కారణం.

### మ్యూల్‌హంటర్.ఏఐ

ఆర్థిక మోసాలకు తావిస్తున్న మ్యూల్ అకౌంట్లకు అడ్డుకట్ట వేసేందుకు 'మ్యూల్‌హంటర్.ఏఐ'కి శ్రీకారం చుట్టామని, ఇందులో భాగస్వామ్యం కావాలని బ్యాంకులను ఆర్బీఐ కోరింది. డబ్బును ఎరగా చూపి అమాయకుల చేత బ్యాంకుల్లో నేరగాళ్లు తెరిపించే ఖాతాలనే మ్యూల్ అకౌంట్స్ అంటారు. అయితే క్రిమినల్స్ తమ అక్రమార్జనను ఈ ఖాతాల్లో భద్రపర్చుకొని తప్పించుకు తిరుగుతుండటాన్ని ఆర్బీఐ గుర్తించింది. ఈ ఖాతాలను కనిపెట్టి చెక్ పెట్టడంపై దృష్టి పెట్టిన రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్.. మ్యూల్‌హంటర్.ఏఐని అభివృద్ధిపర్చింది. రెండు భారీ ప్రభుత్వ రంగ బ్యాంకులతో కలిసి చేపట్టిన మ్యూల్‌హంటర్.ఏఐ పైలట్ ప్రాజెక్ట్‌లో ఉత్సాహవంతమైన ఫలితాలు వచ్చాయనీ దాస్ చెప్పారు. కాబట్టి బ్యాంకులన్నీ సహకరిస్తే ఈ అక్రమ కార్యకలాపాలకు ఇట్టే చెక్ పెట్టవచ్చన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సైతం మ్యూల్‌హంటర్.ఏఐని వినియోగించుకోవాలని బ్యాంకులకు సూచించింది.

### 4 శాతానికి సీఆర్ఆర్ తగ్గింపు

ద్రవ్యోల్బణం ఒత్తిళ్ల నడుమ కీలక వడ్డీరేట్ల తగ్గింపుల జోలికి వెళ్లలేకపోతున్న ఆర్బీఐ.. ఆర్థిక మందగమనం సంకేతాల మధ్య ఈసారి ద్రవ్యసమీక్షలో నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్ఆర్)ని తగ్గించింది. తద్వారా మార్కెట్‌లో రుణ లభ్యతను పెంచింది. అర శాతం కోత పెడుతూ 4.5 శాతం నుంచి 4 శాతానికి సీఆర్ఆర్‌ను పరిమితం చేసింది. ఈ నిర్ణయం రెండు విడుతల్లో అమల్లోకి రానుండగా, డిసెంబర్ 14, 28 తేదీల్లో బ్యాంకులకు సీఆర్ఆర్ మిగులు నిధులు అందుబాటులోకి వస్తాయని ఆర్బీఐ గవర్నర్ దాస్ స్పష్టం చేశారు. దీంతో బ్యాంకుల్లోకి అదనంగా రూ.1.16 లక్షల కోట్ల నగదు నిల్వలు రానున్నాయి. 2022 మే 4న సీఆర్ఆర్‌ను 4 శాతం నుంచి 4.5 శాతానికి ఆర్బీఐ పెంచింది. మే 21 నుంచే ఆ నిర్ణయం అమల్లోకి వచ్చింది. అప్పట్నుంచి అది అలాగే ఉన్నది. కాగా, వాణిజ్య బ్యాంకులు తాము కస్టమర్ల నుంచి సేకరించిన డిపాజిట్లలో కొంతమేర బ్యాంక్ వాల్ట్‌ల్లో లేదా ఆర్బీఐ వద్ద పెట్టాల్సి ఉంటుంది. ఆ మొత్తాలకు సంబంధించిన నిష్పత్తే సీఆర్ఆర్. ఇప్పుడు బ్యాంకులు తమ డిపాజిట్లలో 4 శాతం పక్కకు పెట్టాల్సి ఉంటుంది. వీటిపైన బ్యాంకులకు ఎలాంటి ఆదాయం ఉండదు. ఖాతాదారుల ప్రయోజనార్థం ఆర్బీఐ సీఆర్ఆర్‌ను అమలుపరుస్తూ ఉంటుంది. కీలక వడ్డీరేట్లు యథాతథం. వరుసగా 11వ ద్రవ్యసమీక్షలోనూ 6.5 శాతం వద్దే రెపో రేటు. ప్రవాసుల విదేశీ కరెన్సీ డిపాజిట్లను ఆకర్షించేందుకు ఆర్బీఐ వాటిపై వడ్డీరేట్లను పెంచింది. ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ పతనమవుతున్న నేపథ్యంలో ఇది ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. వివిధ కాలపరిమితి డిపాజిట్లపై తక్షణమే పెరిగిన వడ్డీరేట్లు అమల్లోకి వచ్చాయి. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా ప్రీ-సాంక్షన్డ్ రుణాలకు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులకూ ఆర్బీఐ అనుమతిచ్చింది. దీంతో రుణాల లభ్యత మరింత సులభతరమైనట్టైంది. కాగా, త్వరలోనే ఈ నిర్ణయానికి సంబంధించిన మార్గదర్శకాలను రిజర్వ్ బ్యాంక్ విడుదల చేయనున్నది. డాలర్ ముందు రూపీ వెలవెలబోతున్న తరుణంలో విదేశీ వాణిజ్య లావాదేవీల్లో డాలర్ చలామణిని తగ్గించేలా ఏ చర్యల్నీ తీసుకోవడం లేదని ఆర్బీఐ స్పష్టం చేసింది. అయితే డాలర్ పెరుగుదల ప్రభావం వాణిజ్యంపై పడకుండా ఇతర మార్గాల్లో ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నది. కొన్ని దేశాలతో స్థానిక కరెన్సీల్లోనే పరస్పర వాణిజ్య లావాదేవీలకు ఆర్బీఐ కృషి చేస్తున్నది తెలిసిందే.

### తదుపరి ద్రవ్యసమీక్ష వచ్చే ఏడాది ఫిబ్రవరి 5-7 తేదీల్లో.

ధరల గుర్రానికి కళ్లెం వేయాలి: దాస్ వరుసగా 11వ ద్రవ్యసమీక్షలోనూ కీలక వడ్డీరేట్లను యథాతథంగానే ఉంచిన నేపథ్యంలో వృద్ధిరేటుకు ఊతమిచ్చేలా ఇకనైనా వడ్డీరేట్లను తగ్గించాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. దీంతో ద్రవ్యోల్బణం కట్టడే తమ లక్ష్యమని, ధరల గుర్రానికి కళ్లెం వేయడంపైనే ప్రధానంగా దష్టి పెడుతాంటూ ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ స్పష్టం చేశారు. ఇక ఈ జూలై-సెప్టెంబర్‌లో దేశ జీడీపీ 5.4 శాతానికి పడిపోవడం, అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 6 శాతాన్ని దాటేయడంతో వృద్ధిరేటును పెంచేందుకు, ద్రవ్యోల్బణాన్ని దించేందుకు అవసరమైన అన్ని సాధనాలనూ ఉపయోగిస్తున్నామని దాస్ చెప్పారు.

### మీకు నేను హెడ్‌లైన్ కాను

పదవీకాలం పొడిగింపుపై విలేకరులు అడిగిన ప్రశ్నకు 'ఈ విషయంలో నేను మీకు ఏ హెడ్‌లైన్ ఇవ్వను' అంటూ దాస్ సమాధానాన్ని తోసిపుచ్చారు. ఈ నెల 10తో ఆర్బీఐ గవర్నర్‌గా దాస్ పదవీకాలం ముగియనున్నది. ఇప్పటికే దాస్ టెన్యూర్‌ను కేంద్ర ప్రభుత్వం మూడేండ్లు పెంచిన విషయం తెలిసిందే. 2021లో పదవీకాలం నెల రోజుల్లో ముగుస్తుందనగా పొడిగించారు. ఆర్బీఐ గవర్నర్‌గా ఊర్జిత్ పటేల్ రాజీనామాతో దాస్ వచ్చిన సంగతి విదితమే. ఇక ఆర్బీఐ చరిత్రలో అత్యధిక కాలం గవర్నర్‌గా పనిచేసినవారి జాబితాలో బెనగల్ రామారావు తర్వాత దాస్‌దే స్థానం. ఆర్బీఐ తదుపరి గవర్నర్ ఎవరన్నది ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలతో కూడిన కమిటీ నిర్ణయిస్తుంది.

### ఎవరేమన్నారు?

ఈసారి ద్రవ్యసమీక్షలో దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థకు కలిసొచ్చే నిర్ణయాలనే ఆర్బీఐ ప్రకటించింది. సీఆర్ఆర్ తగ్గింపు, విదేశీ కరెన్సీ డిపాజిట్లపై వడ్డీరేట్ల పెంపు, పూచీకత్తులేని వ్యవసాయ రుణాల పరిమితిని పెంచడం బాగుంది.

# మార్కెట్లోకి హోండా థర్డ్ జనరేషన్ అమేజ్ రూ.7.99 లక్షల నుంచి ప్రారంభం

ప్రముఖ కార్ల తయారీ సంస్థ హోండా ఇండియా తన థర్డ్ జనరేషన్ సబ్ కంపాక్ట్ అమేజ్ కారు దేశీయ మార్కెట్లో ఆవిష్కరించింది. దీని ధర రూ.7.99 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమై రూ.10.89 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకూ పలుకుతుంది. ఇవీ ఇంట్రడ్యూసరీ ధరలు అని, 45 రోజుల వరకూ బుకింగ్ చేసుకునే వారికి ఈ ధరలు వర్తిస్తాయి. వీ, వీఎక్స్, జడ్ఎక్స్ వేరియంట్లలో న్యూ అమేజ్ లభిస్తుంది. న్యూ మారుతి సుజుకి డిజైర్, హ్యుండాయ్ ఔరా, టాటా టైగోర్ వంటి పాపులర్ కంపాక్ట్ సెడాన్‌లతో పోటీ పడుతుంది. సెకండ్ లెవల్ అడాస్ షూట్ తో వస్తున్న హోండా అమేజ్ అత్యంత పాపులర్ కారు. కొల్లిషన్ మిటిగేషన్ బ్రేకింగ్, ఆటో హై బీం, అడ్వాన్స్ క్రూయిజ్ కంట్రోల్, లేన్ కీపింగ్ అసిస్ట్, రోడ్ డిపార్చర్ మిటిగేషన్ తదితర ఫీచర్లు ఉన్నాయి. ఆసక్తి గల కస్టమర్లు ఆన్‌లైన్‌లో గానీ, సమీప డీలర్ల వద్ద గానీ బుక్ చేసుకోవచ్చు. 2025 జనవరి నుంచి డెలివరీలు ప్రారంభిస్తారు. హోండా న్యూ అమేజ్ కారు 1.2 లీటర్ల, ఫోర్ సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ కలిగి ఉంటుంది. ఈ ఇంజిన్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ లేదా సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ తదితర ఫీచర్లు ఉంటాయి. హోండా లేన్ వాచ్ కెమెరా ఉంటుంది. ఇది బ్లైండ్ స్పాట్ మానిటర్ మాదిరిగా పని చేస్తుంది.




### హోండా అమేజ్ వీ వేరియంట్ ఇలా

హోండా అమేజ్ వీ వేరియంట్ ఎంట్రీ లెవెల్ కారు. పవర్ అడ్జస్టబుల్, బాడీ కలర్డ్ ఓఆర్వీఎంస్ విత్ ఎల్ఈడీ టర్న్ ఇండికేటర్స్, 8-అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ విత్ వైర్ లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే, సెమీ డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్, 7- అంగుళాల ఎంఐడీ ఉంటాయి. వాయిస్ కమాండ్స్, 4-స్పీకర్ సౌండ్ సిస్టమ్, మాన్యువల్ ఎయిర్ కండిషనింగ్, స్టీరింగ్ మౌంటెడ్ కంట్రోల్స్, 4-స్పీకర్ సౌండ్ సిస్టమ్, టిల్ట్ స్టీరింగ్ అడ్జస్ట్, 14 అంగుళాల స్టీల్ వీల్స్ విత్ కవర్స్, ఎల్ఈడీ ప్రొజెక్టర్ హెడ్ లైట్స్ విత్ ఎల్ఈడీ డీఆర్ఎల్స్, ఎల్ఈడీ టెయిల్ లైట్స్, షార్క్ ఫిన్ యాంటినా ఉంటాయి. హోండా అమేజ్ వీ వేరియంట్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ రూ.8 లక్షలు (ఎక్స్ షోరూమ్), సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ రూ.9.20 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. ఫ్యాబ్రిక్ అప్ హోల్‌స్టరీ, రేర్ ఆర్మ్ రెస్ట్ విత్ కప్ హోల్డర్స్, పెడల్ షిఫ్టర్స్ (సీవీటీ), కీ లెస్ ఎంట్రీ, ఎలక్ట్రికల్ ట్రంక్ లాక్ విత్ కీలెస్ రిలీజ్, ఆల్ ఫోర్ పవర్ విండోస్, 6 ఎయిర్ బ్యాగ్స్, ఏబీఎస్ విత్ ఈబీడీ, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్ (ఈఎస్సీ), ట్రాక్షన్ కంట్రోల్, డే / నైట్ ఇన్ సైడ్ రేర్ వ్యూ మిర్రర్, 3- పాయింట్ సీట్ బెల్ట్స్, హెడ్ రీస్ట్రెంట్స్ ఫర్ ఆల్ సీట్స్, హిల్ స్టార్ట్ అసిస్ట్, ఐసోఫిక్స్ చైల్డ్ సీట్ మౌంట్స్, రేర్ పార్కింగ్ సెన్సర్లు అండ్ కెమెరాలు ఉంటాయి.


### హోండా అమేజ్ వీఎక్స్ ఇలా

హోండా అమేజ్ మిడ్ స్పెషిఫికేసన్ వీఎక్స్ ట్రిమ్ కారు మాన్యువల్ ట్రాన్స్ మిషన్ వేరియంట్ రూ.9.10 లక్షలు (ఎక్స్ షోరూమ్), సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ వేరియంట్ రూ.10 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. అదనంగా ఎల్ఈడీ ప్రొజెక్టర్ ఫాగ్ లాంప్స్, 15-అంగుళాల అల్లాయ్ వీల్స్, పవర్ ఫోల్డింగ్ వింగ్ మిర్రర్స్ తోపాటు సాటిన్ మెటాలిక్ గార్నిష్ ఆన్ డాష్ బోర్డ్, పుష్ స్టార్ట్ అండ్ స్టాప్ బటన్, ఆటో హెడ్ ల్యాంప్స్, వైపర్స్, రేర్ డీఫాగర్, రిమోట్ ఇంజిన్ స్టార్ట్ (సీవీటీ), ఆటో క్లైమేట్ కంట్రోల్ విత్ మ్యాక్స్ కూల్ మోడ్, రేర్ ఏసీ వెంట్స్, వైర్ లెస్ చార్జర్, కనెక్టెడ్ కార్ టెక్ విత్ అలెక్సా కంపాటిబిలిటీ, టూ అడిషనల్ ట్వీటర్లు, రేర్ వ్యూ కెమెరా, లేన్ వాచ్ కెమెరా ఉంటాయి.

### రూ.9.70 లక్షల నుంచి అమేజ్ జడ్ఎక్స్

టాప్ స్పెక్ జడ్ఎక్స్ ట్రిమ్ కారు డ్యుయల్ టోన్ 15-అంగుళాల వీల్స్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్ వంటి హోండా సెన్స్ అడాస్ ఫీచర్లు, ఆటోమేటిక్ ఎమర్జెన్సీ బ్రేకింగ్ సిస్టమ్, లేన్ కీపింగ్ అసిస్ట్, ఆటో హై బీం తదితర ఫీచర్లు ఉంటాయి. రేడియంట్ రెడ్ మెటాలిక్, ఒబ్సిడియాన్ బ్లూ పెరల్, గోల్డెన్ బ్రౌన్ మెటాలిక్, మీటరాయిడ్ గ్రే మెటాలిక్, లునార్ సిల్వర్ మెటాలిక్, ప్లాటినం వైట్ పెరల్ రంగుల్లో అమేజ్ కారు లభిస్తుంది. 1.2 లీటర్ల 4-సిలిండర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ విత్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ లేదా సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ వేరియంట్లలో లభిస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 90 హెచ్పీ విద్యుత్ %-% 110 ఎన్ఎం టార్చ్ వెలువరిస్తుంది. సీవీటీ మోడల్ కారు లీటర్ పెట్రోల్ పై 19.46 కి.మీ, 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ ఆప్షన్ 18.65 కి.మీ మైలేజీ ఇస్తుంది. మూడేండ్లు స్టాండర్డ్ వారంటీతోపాటు దాన్ని అపరిమిత దూరంతోపాటు ఏడేండ్ల వరకూ పొడిగించుకునే అవకాశం ఉంటుంది. అప్ రైట్ గ్రిల్లె, ట్విన్ పాడ్ ప్రొజెక్టర్ హెడ్ లైట్స్, సింపుల్ అండ్ నీట్ బంపర్ డిజైన్ విత్ ప్రొజెక్టర్ ఫాగ్ ల్యాంప్స్ తదితర ఫీచర్లు ఉంటాయి.

## కొత్త కలర్ ఆప్షన్‌లో మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా మోటరోలా ఎడ్జ్ 50 నియో



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ మోటరోలా తన మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్లు కొత్త కలర్ ఆప్షన్ లో తీసుకొస్తున్నది. పాంటోన్ కలర్ మొచ్చా మౌజ్ రంగులో వచ్చే ఏడాది వస్తాయని తెలిపింది. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ 6.9 అంగుళాల ఫుల్ హెచ్డీం ఎల్టీపీఓ పోలెడ్ మెయిన్ డిస్ ప్లే, 4-అంగుళాల కవర్ స్క్రీన్, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్ 6.4 అంగుళాల ఫ్లాట్ ఎల్టీపీఓ పోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటాయి. మొచ్చా మౌజ్ కలర్ ఆప్షన్ లో వస్తున్న మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్లు సెలెక్టెడ్ గ్లోబల్ మార్కెట్లలో మాత్రమే లభిస్తాయి. భారత్ మార్కెట్లో లభిస్తుందా? లేదా? అన్న సంగతి వెల్లడి కాలేదు. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ మిడ్ నైట్ బ్లూ, స్ప్రింగ్ గ్రీన్, పీచ్ ఫజ్ కలర్ ఆప్షన్లు, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్ నాటికల్ బ్లూ, పయోంకియా, లాట్టే, గ్రిసైల్లె షేడ్స్ లో ఆవిష్కరించారు. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ 12 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.99,999లకు లభిస్తుంది. 6.9 అంగుళాల ఫుల్ హెచ్డీం మెయిన్ స్క్రీన్, 4 అంగుళాల ఔటర్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్ ఎస్వోసీ, 45 వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 4000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. డ్యుయల్ 50-మెగా పిక్సెల్ రేర్ కెమెరాలు, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32-మెగా పిక్సెల్ కెమెరా

## 'మిరాయ్' ది సూపర్ యోధ విడుదలపై ప్రకటన

గత ఏడాదిలో విడుదలైన 'హనుమాన్' సినిమాతో హీరో తేజ సజ్జా జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పుడు ఆయన తర్వాతి సినిమా 'మిరాయ్' పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల కానుంది. ఈ మూవీ నుంచి విడుదలైన గ్లింప్స్, పోస్టర్స్ ప్రేక్షకులను మెప్పించాయి. దీంతో ఈ సినిమా విడుదల తేదీ కోసం ఎదురుచూస్తున్న ఫ్యాన్స్‌కు మేకర్స్ గుడ్‌న్యూస్ చెప్పారు. ఈ క్రమంలో మిరాయ్ విడుదల తేదీని వారు ప్రకటించారు. 'మిరాయ్' ది సూపర్ యోధ అనే ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో తేజ సజ్జా యోధుడిగా కనిపించనున్నారు. కార్తిక్ ఘట్టమనేని ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ భారీ బడ్జెట్‌తో ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తోంది. తెలుగుతోపాటు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీ, మరాఠీ భాషల్లో 2025 ఆగష్టు 1న ఫార్మెట్‌లో ఈ మూవీని విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. రక్షా బంధన్, ఇండిపెండెన్స్ డేను టార్గెట్ చేస్తూ ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఇందులో రితిక నాయక్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. మంచు మనోజ్ విలన్ పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రం ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడిన ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండనుంది. మిరాయ్ అనేది అశోకుని కాలంలో రహస్యమైన ఓ శాసనం అని గతంలో డైరెక్టర్ కార్తిక్ చెప్పారు. దీని గురించి సినిమా విడుదల తర్వాత పూర్తిగా అందరికీ అర్థమవుతుందని ఆయన పేర్కొన్నారు.మేన్షన్ హౌస్ మల్లేష్ మొదలెట్టేశాడు...

శ్రీనాథ్ మాగంటి హీరోగా నటించిన 'మేన్షన్ హౌస్ మల్లేష్' మూవీ ఫస్ట్ సింగిల్ ను ప్రముఖ కథానాయకుడు అడివి శేష్ విడుదల చేశారు.

శ్రీనాథ్ మాగంటి, గాయత్రి రమణ, సాయి కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రలు పోషించిన చిత్రం 'మేన్షన్ హౌస్ మల్లేష్'. బాల సతీశ్ దర్శకత్వంలో రాజేశ్ ఈ సినిమాను నిర్మించారు. సురేశ్ బొబ్బిలి సంగీతం అందించిన ఈ సినిమా నుండి ఫస్ట్ సింగిల్ విడుదలైంది. 'బంగారి బంగారి' అంటూ సాగే ఈ పాటను రామజోగయ్య శాస్త్రి రాయగా, హరిణి ఇవటూరి పాడారు. ఈ సాంగ్ లో లీడ్ పెయిర్ కెమిస్ట్రీ బ్యూటిఫుల్ గా ఉంటుందని మేకర్స్ చెప్పారు. ఈ లిరికల్ వీడియోను హీరో అడివి శేష్ రిలీజ్ చేసి టీమ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆకట్టుకుంటున్న ఆటిట్యూడ్ స్టార్ 'రెడ్డి మామ' సాంగ్




ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్ నటిస్తున్న కొత్త సినిమా 'బరాబర్ ప్రేమిస్తా'. ఈ చిత్రానికి సంపత్ రుద్ర దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను కాకర్ల సత్యనారాయణ సమర్పణలో సిసి క్రియేషన్స్, ఎవిఆర్ మూవీ వండర్స్ బ్యానర్లపై గెడా చందు, గాయత్రి చిన్ని, ఎవిఆర్ నిర్మిస్తున్నారు. మిస్ ఇండియా ఫైనలిస్ట్ మేఘనా ముఖర్జీ హీరోయిన్ గా నటిస్తోంది. అర్జున్ మహీ ("ఇష్టంగా" ఫేమ్) ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ఇది వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు, టీజర్ ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో అంచనాల్ని పెంచేశాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ మాస్ బీట్ సాంగ్‌ను ప్రముఖ నిర్మాత దిల్ రాజు రిలీజ్ చేశారు. 'రెడ్డి మామ' అంటూ హుషారుగా సాగే ఈ పాటను సురేష్ గంగుల రచించారు. నకాష్ అజీజ్, సాహితి చాగంటి ఆలపించగా.. ఆర్ఆర్ ధృవణ్ మంచి ఊపున్న బీట్‌ను అందించారు. ఇన్ స్టంట్ చార్ట్ బస్టర్‌గా ఈ పాట ఉందని దిల్ రాజు మెచ్చుకున్నారు. చిత్రయూనిట్‌కు ఆయన ఆల్ ది బెస్ట్ తెలిపారు. త్వరలోనే రిలీజ్ కాబోతోన్న ఈ చిత్రానికి వైఆర్ శేఖర్ కెమెరామెన్‌గా, బొంతల నాగేశ్వర్ రెడ్డి ఎడిటర్‌గా పని చేశారు.

## ఓటీటీ కన్నా ముందే..
# ఇదేం ట్విస్ట్ చినరాజు



'సంక్రాంతికి వస్తున్నాం'తో ఈ ఏడాది సంక్రాంతికి భారీ విజయం అందుకున్నారు అగ్ర కథానాయకుడు వెంకటేశ్ (ఆయన హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో జీ తెలుగు నేడు ఆసక్తికర ప్రకటన చేసింది. మార్చి 1న సాయంత్రం ఆరు గంటలకు టెలివిజన్ ప్రీమియర్‌గా ఈ సినిమా ప్రసారం కానుందని తెలిపింది. సాధారణంగా ఏదైనా సినిమా థియేటర్లలో విడుదలయ్యాక కొన్ని వారాలకు ఓటీటీలోకి అడుగుపెడుతుంది. ఈక్రమంలోనే 'సంక్రాంతికి వస్తున్నాం' కూడా అదే ట్రెండ్‌ను ఫాలో అవుతుందని సినీప్రియులు భావించారు. జీ తెలుగు నుంచి ఈ సినిమా గురించి ప్రకటన వచ్చినప్పటికీ దానికి ఇంకా సమయం ఉంటుందని.. ముందు ఓటీటీలోనే వస్తుందని అందరూ అనుకున్నారు. అయితే సినీప్రియుల అంచనాలను తారుమారు చేస్తూ తాజాగా టెలివిజన్ ప్రీమియర్‌కు సంబంధించిన ప్రకటన వెలువడటంపై అందరూ ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం' కొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టిందని మాట్లాడుకుంటున్నారు. లఅమెరికాలో పెద్ద వ్యాపారవేత్తగా వెలుగొందుతున్న తెలుగువాడు సత్య ఆకెళ్ల (అవసరాల శ్రీనివాస్). అతనితో సొంత రాష్ట్రంలో ఓ నాలుగైదు కంపెనీలు పెట్టించి.. ప్రజల మన్ననలు పొందాలన్న ఆలోచనతో తెలంగాణ సీఎం కేశవ (నరేశ్) అతనిని హైదరాబాద్‌కు తీసుకొస్తారు. అతని సెక్యూరిటీ బాధ్యతల్ని సీఎం మీనాక్షి (మీనాక్షి చౌదరి)కి అప్పజెబుతాడు. అయితే సత్య భాగ్యనగరానికి రాగానే పాండే గ్యాంగ్ అతన్ని కిడ్నాప్ చేస్తుంది. అయితే ఈ విషయం బయటకు పొక్కితే ప్రభుత్వం పడిపోతుందన్న భయంతో సీఎం కేశవ.. ఓ రహస్య ఆపరేషన్ చేపట్టాలని నిర్ణయించుకుంటాడు. ఇందుకోసం మాజీ పోలీస్ అధికారి, ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ యాదగిరి దామోదర రాజు అలియాస్ చిన్నరాజు (వెంకటేశ్)ను రంగంలోకి దించాలని భావిస్తారు. దీంతో ఈ ఆపరేషన్ కోసం రాజును ఒప్పించే బాధ్యతను అతని మాజీ ప్రేయసి మీనాక్షి తీసుకుంటుంది. మరి ఆ తర్వాత ఏమైంది? పోలీస్ వ్యవస్థపై కోపంతో ఉద్యోగాన్ని వదిలేసిన రాజును ఈ ఆపరేషన్ కోసం మీనాక్షి ఎలా ఒప్పించింది? తన భర్త ప్రేమ విషయం తెలిసి ఆ ఆపరేషన్‌కు పంపించడానికి భాగ్యం (ఐశ్వర్య రాజేశ్) ఎలా ఒప్పుకొంది? వీళ్లు ముగ్గురు కలిసి చేసిన ఆపరేషన్‌లో ఎదురైన సవాళ్లేంటి? అన్నది మిగిలిన కథ.

## ఊర్వశి రౌతేలాను మిస్ చేయడంతో ఫ్యాన్స్ ఫైరయ్యారు.

సంక్రాంతి హిట్ బొమ్మ డాకు మహారాజ్ మరికొద్ది గంటల్లో ఓటీటీలోకి రానుంది. నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ. 150 కోట్లకు పైగా రాబట్టింది. థియేటర్‌లో అదరగొట్టిన ఈ చిత్రం శుక్రవారం (ఫిబ్రవరి 21న) ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్ కానుంది. అయితే ఇటీవల ఓటీటీ రిలీజ్ డేట్ పోస్టర్‌లో దీంతో మరో పోస్ట్‌లో ఊర్వశి రౌతేలా సహా డాకు మహారాజ్ మూవీలో నటించిన ప్రధాన పాత్రలు అందరూ ఉండేలా జాగ్రత్త తీసుకున్నారు.





ఊర్వశికి అన్యాయం?

ఊర్వశి రౌతేలా ఈ మూవీలో కేవలం ఐటం సాంగ్‌లో ఆడిపాడటమే కాకుండా ఓ కీలక పాత్రలోనూ నటించింది. ప్రతి ప్రమోషనల్ ఈవెంట్‌కూ హాజరైంది. సినిమా కోసం ఎంతో కష్టపడ్డ ఆమెకు మరోసారి భంగపాటు ఎదురుకానుందట! ఆమె నటించిన సీన్లు ఓటీటీలో కనిపించవంటూ ప్రచారం జరుగుతోంది. ఊర్వశి నటించిన సన్నివేశాలను నెట్‌ఫ్లిక్స్ నిర్దాక్షిణ్యంగా తొలగిస్తోందని రూమర్లు వ్యాపిస్తున్నాయి. ఈ ప్రచారంపై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సినిమా కోసం ఎంతో కష్టపడిందని, ప్రతి ప్రమోషన్‌కు హాజరైందని, అలాంటి తనకు ఎందుకింత అన్యాయం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.

డాకు మహారాజ్

అయితే ఆ ?ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని తెలుస్తోంది. థియేటర్‌లో ఉన్న ఫుటేజ్ మొత్తాన్ని యథాతథంగా ఓటీటీలోనూ విడుదల చేస్తున్నారట. అంటే ఊర్వశితో బాలయ్య నటించిన సన్నివేశాలు, డ్యాన్స్ స్టెప్పులు ఓటీటీలోనూ చూడొచ్చన్నమాట! డాకు మహారాజ్ సినిమా విషయానికి వస్తే.. బాబీ డైరెక్ట్ చేసిన ఈ చిత్రంలో ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, బాబీ డియోల్ ప్రధాన పాత్రలు పోషించారు. తమన్ సంగీతం అందించాడు.

## 'మిరాయ్' ది సూపర్ యోధ విడుదలపై ప్రకటన

గత ఏడాదిలో విడుదలైన 'హనుమాన్' సినిమాతో హీరో తేజ సజ్జా జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పుడు ఆయన తర్వాతి సినిమా 'మిరాయ్' పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల కానుంది. ఈ మూవీ నుంచి విడుదలైన గ్లింప్స్, పోస్టర్స్ ప్రేక్షకులను మెప్పించాయి. దీంతో ఈ సినిమా విడుదల తేదీ కోసం ఎదురుచూస్తున్న ఫ్యాన్స్‌కు మేకర్స్ గుడ్‌న్యూస్ చెప్పారు. ఈ క్రమంలో మిరాయ్ విడుదల తేదీని వారు ప్రకటించారు. 'మిరాయ్' ది సూపర్ యోధ అనే ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో తేజ సజ్జా యోధుడిగా కనిపించనున్నారు. కార్తిక్ ఘట్టమనేని ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ భారీ బడ్జెట్‌తో ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తోంది. తెలుగుతోపాటు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ,










బెంగాలీ, మరాఠీ భాషల్లో 2025 ఆగష్టు 1న ఫార్మెట్‌లో ఈ మూవీని విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. రక్షా బంధన్, ఇండిపెండెన్స్ డేను టార్గెట్ చేస్తూ ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఇందులో రితిక నాయక్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. మంచు మనోజ్ విలన్ పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రం ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడిన ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండనుంది. మిరాయ్ అనేది అశోకుని కాలంలో రహస్యమైన ఓ శాసనం అని గతంలో డైరెక్టర్ కార్తిక్ చెప్పారు. దీని గురించి సినిమా విడుదల తర్వాత పూర్తిగా అందరికీ అర్థమవుతుందని ఆయన పేర్కొన్నారు.



# రష్మిక ఈ విషయం మాకు తెలీదే.. నీది హైదరాబాదా..

పుష్ప సినిమాతో నేషనల్ క్రష్ మార్క్ తెచ్చుకుంది కన్నడ బ్యూటీ రష్మిక మందన్న. 'పుష్ప-2'తో పాన్ ఇండియా క్రేజ్‌ను దాటుకుపోయింది. ఇప్పుడు సౌత్‌తోపాటు నార్త్‌లోనూ హవా కొనసాగిస్తోంది. శుక్రవారం విడుదలైన 'ఛావా'తో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల ముంబయిలో జరిగిన ఓ ఈవెంట్‌లో ఆమె చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ఆ వ్యాఖ్యలకు కన్నడిగులు రష్మికపై మండిపడుతున్నారు."నేను హైదరాబాద్ నుంచి వచ్చాను. ఇక్కడి ప్రేక్షకులు నాపై చూపిస్తోన్న ప్రేమాభిమానాలు చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉంది" అని ఆమె అనడం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ప్రస్తుతం కర్ణాటకలో దీనిపై చర్చ నడుస్తోంది.. ఆమె వ్యాఖ్యలను పలువురు కన్నడ వాసులు తప్పుపడుతున్నారు. ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతున్నారు. 'విరాజ్‌పేట్ రష్మిక సొంతూరు. హైదరాబాద్‌కు ఎప్పుడు వచ్చింది? ఈ విషయం మాకు తెలియలేదు..!', 'వేరే ప్రాంతాలకు వెళ్లినప్పుడు సొంతూరు గురించి చెప్పడానికి వచ్చిన సమస్య ఏమిటి?' అంటూ పలువురు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. గతంలో కన్నడిగులు ఆమెపై మండిపడ్డ సందర్భాలున్నాయి. కర్ణాటక, కొడగు జిల్లా విరాజ్‌పేటకు చెందిన రష్మిక 'కిరిక్ పార్టీ'తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు రష్మిక. 'ఛలో'తో టాలీవుడ్‌కి పరిచయమైయ్యారు. ఇక్కడ వరుస విజయాలు అందుకున్న ఆమె స్టార్ హీరోయిన్‌గా జాబితాలో చేరిపోయింది. ఇప్పుడు అగ్ర హీరోల సరసన నటిస్తోంది. అంతే కాదు హిందీ పరిశ్రమలోనూ అవకాశాలు అందుకుంటోంది.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com